RNI NO. TELTEL/2022/83470 ●manasakshi.in

# మనసాక్షి

మీకోసం

తెలుగు దినపత్రిక

ఎడిటర్: మల్లె నాగిరెడ్డి

నల్గొండ | హైదరాబాద్ | సంపుటి : 3. సంచిక :344 | పేజీలు 8

మంగళవారం 02 సెప్టెంబర్ 2025 | epaper.manasakshi.in | వెల: రూ.1.00



ఎవరికి వారే ప్రయత్నాలు త్యాగాలు చేసిన తమను గుర్తించాలని కాంగ్రెస్ పార్టీ నేతలు

# స్థానిక టికెట్లకు పోటాపోటీ

**దమ్మపేట. సెప్టెంబర్ 1. మనసాక్షి :-**

రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల నిర్వాహణకు సిద్ధమవుతుండగా, కాంగ్రెస్ నేతల్లో టికెట్ కోసం పోటీ భారీగా పెరిగింది. అశ్వరావుపేట నియోజకవర్గం దమ్మపేట మండలం లోని సర్పంచ్ నుంచి జెడ్పీటీసీ వరకు పోటీ చేసేందుకు మొదటి నుంచి పార్టీలో ఉన్న నేతలతో పాటు అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల సమయంలో చేరిన నేతలు పోటీ పడుతున్నారు. నియోజకవర్గ ఎమ్మెల్యేతో పాటు మంత్రులు, పార్టీ సీనియర్ నేతలను కలుస్తూ తమకు ఈ ఎన్నికల్లో అవకాశం ఇవ్వాలని కోరుతున్నారు. గ్రామాల్లో ఉంటూ రిజర్వేషన్ అనుకూలిస్తే పోటీ కోసం ఏర్పాట్లను చేసుకుంటున్నారు. కాంగ్రెస్ పార్టీలో ఏళ్ల తరబడి కొనసాగుతున్న నేతలు తమకు ఈ ఎన్నికల్లో అవకాశం ఇవ్వాలని కోరుతున్నారు. అధికారం లేని సమయంలో పార్టీ కోసం అన్ని త్యాగాలు చేసిన తమను గుర్తించాలని వారు కోరుతున్నారు. ఎన్నికల సమయంలో ఇతర పార్టీల నుంచి చేరిన నేతలు తమకు అవకాశం ఇవ్వాలంటున్నారు. రెండు వర్గాలు పోటీకి సిద్ధం అవుతుండటంతో వీరందరికి టికెట్లు కేటాయించడం నేతలకు మాత్రం కష్టంగానే ఉండనుంది. ఎమ్మెల్యే జారే ఆదినారాయణ పార్టీ కోసం పనిచేసే వారికే టికెట్లు ఇస్తామని చెబుతున్నా గ్రామ స్థాయిలో మాత్రం అధికార పార్టీ తరపున పోటీ చేసేందుకు ఎక్కువ సంఖ్యలో నేతలు సిద్ధమవుతున్నారు.

**రిజర్వేషన్లకు అనుకూలంగా పోటీకి సిద్ధం :**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గం పరిధిలోని అధికార పార్టీ కాంగ్రెస్ నేతలు స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు సిద్ధమవుతున్నారు. ఇప్పటికే సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలకు ఎన్నికల కమిషన్ సిద్ధమవుతుండగా నేతలు ముందస్తుగా ఏర్పాట్లను చేసుకుంటున్నారు. రాష్టంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉండడం వల్ల ఆ పార్టీ తరపున పోటీ చేసేందుకు ఎక్కువ మంది నేతలు ఆసక్తి చూపుతున్నారు. పదేళ్ల పాటు అధికారానికి దూరంగా ఉన్న కాంగ్రెస్ సీనియర్ నేతలతో పాటు కొత్తగా పార్టీలో చేరిన నేతలు కూడా ఈ ఎన్నికల్లో పోటీ కోసం ఏర్పాట్లు చేసుకుంటున్నారు. పదేళ్ల పాటు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గం జిల్లాలో మెజార్టీ పదవుల్లో బీఆర్ఎస్ నేతలే ఉన్నారు.గ్రామ పంచాయతీల నుంచి జిల్లా పరిషత్ ల వరకు వారే ఎన్నికయ్యారు. సర్పంచ్ లుగా, ఎంపీటీసీలుగా, జెడ్పీటీసీలుగా, ఎంపీపీలుగా, జెడ్పీ చైర్మన్లుగా వారే ఉన్నారు.అశ్వరావుపేట నియోజకవర్గం దమ్మపేట మండలం లోని గ్రామ పంచాయతీ, మండల పరిషత్తులో పదేళ్ల పాటు అధికారానికి దూరంగా ఉన్న కాంగ్రెస్ నేతలు ఈ ధఫా గ్రామ పంచాయతీల నుంచి జెడ్పీ వరకు అన్ని సీట్లలో పాగా వేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. రిజర్వేషన్ల కు అనుకూలంగా పోటీకి సిద్ధం అవుతున్నారు. ఈ ఎన్నికల్లో టికెట్ కేటాయించడం నేతలకు మాత్రం ఈ దఫా ఇబ్బందులు తెచ్చే పరిస్థితి కనిపిస్తుంది.

**పార్టీ కోసం ఎన్నో త్యాగాలు :**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిధిలోని అశ్వరావుపేట నియోజకవర్గాల్లో జరిగిన సమావేశాల్లో తమకు అవకాశం ఇవ్వాలని ఎమ్మెల్యే ,ఎంపీ, మంత్రులకు వివరిస్తున్నారు. పార్టీ కోసం ఎన్నో త్యాగాలు చేశామని, ఇతర పార్టీలో నుంచి చేరిన వారికి ఇస్తే మా పరిస్థితి ఏమిటని ప్రశ్నిస్తున్నారు. నామినేటెడ్, పార్టీ పదవులు రానివారు తమకు తప్పనిసరిగా ఇవ్వాలని కోరుతున్నారు. వీరికి దీటుగానే ఎన్నికల సమయంలో చేరిన వారు ప్రయత్నం చేస్తున్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉండటం వల్ల అధికార పార్టీ మద్దతుతో పోటీ చేస్తే గెలుస్తామని ఎక్కువ మంది నేతలు భావిస్తున్నారు. సీనియర్ నేతలతో పాటు ఎమ్మెల్యే, ఎంపీ,మంత్రులను కలుస్తూ తమకు అవకాశం ఇవ్వాలని ఇరు వర్గాల నేతలు కోరుతున్నా.గ్రామ పంచయతీల పరిధిలో 5 నుంచి 10 మంది వరకు పోటీ పడుతుండగా జడ్పిటిసిలు , ఎంపీటీసీల కోసం అదే రీతిలోనూ పోటీ ఉంది. కొన్ని వర్గాలకు ఎమ్మెల్యే అనుకూలంగా ఉన్నారని పార్టీ నేతల్లో గుసగుసలు ఊహాగానాలు వినిపిస్తున్నాయి మరికొన్ని వర్గాలకు మంత్రులు ,ఎంపీ,ఎమ్మెల్సీ పార్టీ సీనియర్ నేతలు అండగా ఉన్నారు అంటున్నారు.

## హరీశ్, సంతోష్‌ల అవినీతి వల్లే

# కేసీఆర్‌కు మరక

- కేసీఆర్‌కు తెలంగాణ ధ్యాసే తప్ప.. తిండి, డబ్బు ధ్యాస ఉండదని వెల్లడి
- హరీష్ రావు, సంతోష్‌లపై కవిత సంచలన వ్యాఖ్యలు
- కాళేశ్వరం కుట్రల వెనక ప్రధాన సూత్రధారి హరీష్ రావు
- కెసిఆర్‌ను అడ్డంపెట్టుకుని ఆ ఇద్దరు భారీగా ఆస్తులు కూడబెట్టారు
- ఇద్దరి వెనక సిఎం రేవంత్ హస్తం ఉంది
- ఎమ్మెల్సీ కవిత సంచలన వ్యాఖ్యలు

కేసీఆర్‌ను నిజాం.. నిజాం అంటున్నారు. అవును.. ఆనాడు నిజాం కట్టిన ఉస్మాన్‌సాగర్ నీటినే ఇప్పటికీ వినియోగిస్తున్నారు. అలాగే కాళేశ్వరం కూడా చరిత్రలో నిలిచిపోతుంది. కేసీఆర్‌కు తెలంగాణ ధ్యాస తప్ప.. తిండి, డబ్బు ధ్యాస ఉండదు. అటువంటి నేతపై అభాండాలు వేయడం దారుణం. నా వెనుక కాంగ్రెస్ ఉందని.. భాజపా ఉందని సామాజిక మాధ్యమాల్లో ట్రోల్ చేస్తున్నారు. నాది కేసీఆర్ రక్తం. నేను ఇండిపెండెంట్‌గానే ఉంటాను. కేసీఆర్ వంటి గొప్పనేతపై సీబీఐ విచారణ పరిస్థితి వచ్చాక.. పార్టీ ఉంటే ఎంత? లేకపోతే ఎంత? పెద్దసార్ జోలికి వచ్చాక.. ఎవరినీ వదిలిపెట్టను.



**హైదరాబాద్:,మనసాక్షి:**తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ పక్కనున్న కొందరు చేసిన పని వల్లే ఆయనకు చెడ్డపేరు వచ్చిందని ఆవేదన వ్యక్తంచేశారు. కెసిఆర్‌ను బద్నాం చేసే పనిలో హరీష్ రావు, సంతోష్‌ల పాత్ర ఉందని, వారి వెనక సిఎం రేవంత్ రెడ్డి ప్రోద్బలం ఉందని ఘాటు వ్యాఖ్యలు చేశారు. అందులో ఐదేళ్లపాటు ఇరిగేషన్ శాఖ మంత్రిగా ఉన్న హరీశ్‌రావు పాత్ర లేదా అని సూటిగా ప్రశ్నించారు. మాజీ ఎంపీ సంతోష్, హరీశ్‌రావు వల్లే కేసీఆర్‌కు చెడ్డపేరు వచ్చిందన్నారు. హైదరాబాద్‌లో ఏర్పాటు- చేసిన మీడియా సమావేశంలో కవిత మాట్లాడారు. కాళేశ్వరంలో చిన్నభాగం కుంగితే మొత్తం ప్రాజెక్టు పోయినట్లు- రాద్ధాంతం చేస్తున్నారని మండిపడ్డారు. కేసీఆర్ జనం కోసం పని చేస్తే.. వాళ్లు ఆస్తుల పెంపుకోసం పని చేశారు. హరీశ్‌రావు, సంతోష్ నాపై ఎన్నో సార్లు కుట్రలు చేశారు. అయినా నేను నోరు మెదపలేదు. ఈ రోజు కేసీఆర్ బిడ్డగా నేను ఎంతో బాధపడుతున్నా. హరీశ్‌రావు, సంతోష్ వెనుక రేవంత్‌రెడ్డి ఉన్నారు. వారి మధ్య లోపాయకారి ఒప్పందం కుదిరింది. హరీశ్‌రావు, సంతోష్‌ను రేవంత్ రెడ్డి ఏమీ అనరు. నా తండ్రిపైనే బాణం వేస్తారు. కేసీఆర్ మీద సీబీఐ దర్యాప్తు వేశాక పార్టీ ఉంటే ఏంటి? లేకపోతే ఏంటి? ఇది నా తండ్రి పరువునకు సంబంధించింది. నా లేఖ బయటకు వచ్చినా నేను ఎవరి పేర్లు బయటపెట్టలేదు. రేవంత్‌రెడ్డి ప్రీ-ప్లాన్డ్‌గా సీబీఐ దర్యాప్తుకు ఆదేశించారని అన్నారు.

## వరద సహాయక చర్యల్లో

# వేగం పెంచండి

- తక్షణ సాయం రూ.10 కోట్లు
- తీవ్ర నష్టం వాటిల్లిన జిల్లాలకు వెంటనే ఇస్తాం
- సమగ్ర వివరాలతో రెండు రోజుల్లో నివేదిక ఇవ్వాలి
- కేంద్ర సాయం కోరేందుకు ఢిల్లీకి ఉప ముఖ్యమంత్రి బృందం
- ఉన్నతస్థాయి సమీక్షలో సీఎం రేవంత్
- ఎస్డీఆర్ఎఫ్ నిధులను ఖర్చు చేయకపోవడంపై ఆగ్రహం

**హైదరాబాద్: ,మనసాక్షి:**భారీ వర్షాలు, వరదలతో తీవ్ర నష్టం వాటిల్లిన జిల్లాల కలెక్టర్లకు తక్షణ ఉపశమనం కింద రూ.10 కోట్లు, సాధారణ నష్టం చోటుచేసుకున్న జిల్లాల కలెక్టర్లకు రూ.5 కోట్ల చొప్పున విడుదల చేయనున్నట్లు ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి ప్రకటించారు. మున్ముందు అకాల వర్షాలు, వరదలు తరచూ సంభవించే ప్రమాదముందని... అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు అప్రమత్తంగా ఉండటంతోపాటు విపత్తుల సమయంలో తక్షణమే క్షేత్రస్థాయికి వెళ్లాలని ఆదేశించారు. సోమవారం రాష్ట్ర సచివాలయంలో భారీ వర్షాలు, వరదలతో చోటుచేసుకున్న నష్టంపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కామారెడ్డి, ఆదిలాబాద్, రాజన్న సిరిసిల్ల, కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లాల కలెక్టర్లతో వీడియోకాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. సహాయక చర్యలను వేగవంతం చేయాలని, పరిహారాలను వెంటనే విడుదల చేయాలని సూచించారు.





## భద్రాద్రి జిల్లాలో భారీ వర్షం

అంతా జలమయం..

ఇళ్లల్లోకి చేరిన వరద నీరు

దమ్మపేట పాల్వంచ ప్రధాన రహదారి నీరు ముంచెత్తి రాకపోకలకు తీవ్ర అంతరాయం



## భారత్, రష్యాలది బలమైన స్నేహం

పరస్పర అవగాహనతో ముందుకు సాగుతున్నాం

షాంఘై వేదిక నుంచి ప్రధాని మోదీ



## స్థానికత అంశంపై సుప్రీంకోర్టు సంచలన తీర్పు

9నుంచి 12 తరగతులు చదివితేనే లోకల్‌గా పరిగణింపు

సుప్రీం ధర్మాసనం తీర్పు వెలువరింపు



## విజనరీ లీడర్

### చంద్రబాబు నాయుడు

పరిపాలనా దక్షత ఆయనకున్న ప్రత్యేకత

చంద్రబాబు 30 ఏళ్ల

సిఎం ప్రస్థానంపై పవన్ అభినందనలు

## కాళేశ్వరం అవినీతి జరిగిందని తేలింది



కవిత వ్యాఖ్యలే ఇందుకు నిదర్శనం ఆమె వ్యాఖ్యలతో కాంగ్రెస్‌కు ఏం సంబంధం పిసిసి చీఫ్ మహేశ్ గౌడ్ వ్యాఖ్య



## భూకంపాల దేశం..అఫ్గానిస్థాన్

అఫ్గానిస్థాన్‌లోని దారా మజార్ గ్రామంలో భూకంపంలో గాయపడిన వారికి

పంట పొలాల సమీపంలో ప్రాథమిక చికిత్స అందిస్తున్న పౌర రక్షణ సిబ్బంది

# కాళేశ్వరం అవినీతి జరిగిందని తేలింది



హైదరాబాద్: కవిత చేసిన ఈ వ్యాఖ్యల ద్వారా కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి జరిగిందని తేలిపోయిందని పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు.కాళేశ్వరంలో తప్పు చేసింది కేసీఆరా? లేదా హరీశ్ రావా? అనేది తమకు అనవసరమన్నారు. వారి ప్రభుత్వ హయాంలోనే ఈ స్కాం జరిగిందనేది స్పష్టమైందని తెలిపారు. కవిత సైతం ఇప్పుడు అదే చెప్పారంటూ పీసీసీ చీఫ్ కుండ బద్దలు కొట్టారు. మాజీ సీఎం కేసీఆర్‌పై కొందరు అగ్రనేతలు కుట్రలు చేస్తున్నారని.. వారి వెనుక సీఎం రేవంత్ రెడ్డి ఉన్నారంటూ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సంచలన వ్యాఖ్యల నేపథ్యంలో సోమవారం హైదరాబాద్‌లో తెలంగాణ పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ స్పందించారు. సీఎం రేవంత్ రెడ్డిపై కల్వకుంట్ల కవిత వ్యాఖ్యలను ఆయన ఖండించారు. అయితే కాళేశ్వరం ప్రాజెక్ట్ అవినీతిలో మామ కేసీఆర్ వాటా ఎంత..? అల్లుడు హరీశ్ రావు వాటా ఎంత..? అనేది తేలాల్సి ఉందన్నారు. కేసీఆర్ కుటుంబంలో మూడు ముక్కలాట ఫైనల్‌కి చేరిందని ఆయన వ్యంగ్యంగా అన్నారు. అయినా.. కుటుంబ కలహాలను తమపై రుద్దడం ఏంటంటూ కవితపై ఈ సందర్భంగా ఆయన మండిపడ్డారు. ఏమీ తప్పు చేయలేదంటున్న బీఆర్ఎస్ నేతలు.. సీబీఐ అనగానే ఎందుకు జంకుతున్నారంటూ వారిని సూటిగా ప్రశ్నించారు. వారు తప్పు చేయక పోతే విచారణ ఎదుర్కోవాలని బీఆర్ఎస్ నేతలకు సవాల్ విసిరారు. మొదటి దఫా ప్రభుత్వంలో ఇరిగేషన్ మంత్రిగా హరీశ్ రావు తప్పు చేస్తే.. ఆయనపై అప్పటి సీఎం కేసీఆర్ బాధ్యతగా ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. ఆ సమయంలోనే కల్వకుంట్ల కవిత సైతం ఎందుకు మాట్లాడ లేదు..? అంటూ టీ-పీసీసీ చీఫ్ సందేహం వ్యక్తం చేశారు. మొదట కేటీఆర్, అనంతరం కవిత అమెరికా పర్యటనకు వెళ్లి ఒక అవగాహన కదుర్చుకొని.. అంతర్గత కలహాలతో హరీష్‌రావును టార్గెట్ చేశారని పీసీసీ చీఫ్ పేర్కొన్నారు. కేసీఆర్ కుటుంబ కలహాలతో కాంగ్రెస్ పార్టీకి ఎటువంటి సంబంధం లేదని ఆయన అన్నారు. బిఆర్ఎస్ పార్టీ అవినీతిని బయటపెట్టడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. కేసీఆర్ చుట్టూ దెయ్యాలున్నాయని గతంలో చెప్పిన కవిత.. ఆ దెయ్యాలు హరీశ్ రావు, సంతోష్ రావేనా..? ఇంకా ఎవరెవరు ఉన్నారో స్పష్టం చేయాలంటూ ఆమెను డిమాండ్ చేశారు. కవిత మాటలు నిజమా..? ఆదివారం అసెంబ్లీ మాట్లాడిన హరీశ్ రావు మాటలు నిజమా..? అనేది వారు స్పష్టం చేయాలంటూ పీసీసీ చీఫ్ మహేష్ డిమాండ్ చేశారు. కవిత వ్యాఖ్యలతో కాళేశ్వరం ప్రాజెక్టులో భారీగా అవినీతి జరిగిందని రుజువైందని ఆయన పేర్కొన్నారు.మొదటి దఫా ప్రభుత్వంలో హరీష్ రావు తప్పు చేస్తే కెసిఆర్ ఎందుకు చర్య తీసుకోలేదని ఆయన ప్రశ్నించారు.

# స్థానికత అంశంపై సుప్రీంకోర్టు సంచలన తీర్పు



న్యూఢిల్లీ: స్థానికత అంశంపై సుప్రీంకోర్ట్ సంచలన తీర్పునిచ్చింది. తెలంగాణలో వైద్య విద్య చదవాలనుకునే విద్యార్థులకు నాలుగేళ్ల స్థానికత తప్పనిసరి అని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది. ఇదే అంశంపై రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవోను సమర్థించింది. గతంలో తెలంగాణ హైకోర్టు సింగిల్ జడ్జి, డివిజన్ బెంచ్ ఇచ్చిన ఉత్తర్వులు పక్కన పెడుతూ సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని సుప్రీంకోర్టు ధర్మాసనం తీర్పు వెలువరించింది. 9వ తరగతి నుంచి 12వ తరగతి వరకు తెలంగాణలో చదవాల్సిందేనన్న నిబంధనను అత్యున్నత న్యాయస్థానం సమర్థించింది. తెలంగాణలో వరుసగా 9 ,10, 11,12 తరగతులు చదివితేనే లోకల్ అంటూ స్పష్టం చేసింది. అయితే ఈ రూల్స్ లో ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలకు మాత్రం మినహాయింపు ఉంటు-ందనే షరతు పెట్టింది సుప్రీం కోర్ట్. లోకల్ రిజర్వేషన్ అంశంపై తెలంగాణకు ఊరట కలిగించేలా సుప్రీంకోర్టు కీలక తీర్పునిచ్చింది. వరుసగా నాలుగేళ్లు అంటే 9వ, 10వ, 11వ, 12వ తరగతులు తెలంగాణలో చదివితేనే స్థానికుడిగా పరిగణించాలని స్పష్టంచేసింది. అయితే, ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలకు మాత్రం మినహాయింపు ఇచ్చింది. స్థానికత అంశంలో రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీఓ నెంబర్ 33కి అత్యున్నత న్యాయస్థానం పూర్తి స్థాయి మద్దతు తెలిపింది. తెలంగాణలో స్థానిక రిజర్వేషన్ల అంశం ఎప్పటి నుంచో వివాదాస్పదంగా కొనసాగుతోంది. రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీఓ 33 ప్రకారం ఇంటర్మీడియట్‌కు ముందు వరుసగా నాలుగేళ్లు చదివిన విద్యార్థులనే స్థానికులుగా పరిగణించాలని స్పష్టం చేసింది. కానీ, కొందరు విద్యార్థులు దీన్ని సవాల్ చేస్తూ కోర్టును ఆశ్రయించారు. ఈ కేసులో హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను రద్దు చేస్తూ సుప్రీంకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. ప్రతి రాష్ట్రం తన స్థానిక రిజర్వేషన్ల కోసం తగిన నిబంధనలు రూపొందించుకునే అధికారం ఉందని సుప్రీంకోర్టులో తెలంగాణ రాష్ట్రం వాదనలు వినిపించింది. అయితే రాష్ట్ర విభజన తర్వాత తమ పిల్లలు మరో రాష్ట్రంలో చదవాల్సి వచ్చిందని అభ్యర్థుల తరపున వాదనలు వినిపించారు పిటిషనర్లు. అయితే ఇప్పటికే రాష్ట్రంలో లోకల్ కోటా పై జీవో 33 ను అమలు చేస్తున్నామని తెలంగాణ ప్రభుత్వం సుప్రీం కోర్టుకు విన్నవించింది. అయితే ప్రభుత్వ ఉద్యోగులు తప్పని పరిస్థితుల్లో ఇతర రాష్ట్రాల్లో పని చేస్తున్నారని..దాంతో వాళ్ళ పిల్లలకు జీవో 33 నుంచి మినహాయింపు ఇస్తామని ప్రభుత్వం కోర్టుకు చెప్పింది. రాష్ట్రప్రభుత్వం చెప్పిన అంశాలను పరిగణలోకి తీసుకున్న సుప్రీం కోర్ట్ చీఫ్ జస్టిస్ బి ఆర్ గవాయ్ ధర్మాసనం తీర్పు వెల్లడించింది. అయితే గతేడాది హైకోర్ట్ ఇచ్చిన తాత్కాలిక మినహాయింపుతో స్థానిక కోటా కింద ప్రయోజనం పొందిన విద్యార్థులు తమ ప్రయోజనాలను కొనసాగించవచ్చని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఇకపై ఎంబీబీఎస్, బీడీఎస్ యూజీ కోర్సులలో జీవో 33 ప్రకారమే స్థానిక కోటా రిజర్వేషన్లు అమలుకానున్నాయి. అయితే ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలకు మాత్రమే జీవో 33 నుంచి మినహాయింపు ఇస్తామనడంపై ప్రైవేటు- ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తాము కూడా తప్పని పరిస్థితుల్లోనే రాష్ట్రాన్ని వదిలి ఇతర రాష్ట్రాల్లో ఉద్యోగాలు చేయాల్సి వస్తుందని తమ పిల్లల భవిష్యత్ గురించి ప్రభుత్వము కోర్టులు ఆలోచించాలని వేడుకుంటున్నారు.

# భద్రాద్రి జిల్లాలో భారీ వర్షం

**దమ్మపేట, సెప్టెంబర్ 1, మనసాక్షి :-**





అర్ధరాత్రి ఉరుములు మెరుపులతో కురిసిన వర్షం అతలాకుతలం చేసింది. అందరూ నిద్రిస్తుండగా వచ్చిన వాన లోతట్టు ప్రాంతాలను ముంచెత్తింది. భారీ వర్షపాతం కారణంగా లోతట్టు ప్రాంతాలు నీట మునిగి పోయి, ప్రధాన రహదారులు చెరువుల్లా మారాయి. మందలపల్లి, అప్పకుంట చెరువు అలుగు నీటిలో దమ్మపేట%-%పాల్వంచ ప్రధాన రహదారి మీద నీరు ముంచెత్తి రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. వాహనాలు కదలలేని పరిస్థితి నెలకొంది. నెమలిపేట గ్రామంలో కాలువ పొంగిపొర్లి పలు ఇళ్లలోకి నీరు చేరింది. అప్పారావుపేట పామాయిల్ కర్మాగారం వైపు నుండి వచ్చే వరద నీటితో అప్పారావుపేట హరిజనవాడ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.ఇళ్లలోకి వరద నీరు చేరడంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. నిద్రిస్తున్న వారంతా ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. అసలు ఏం జరుగుతుంది, ఇళ్లలోకి ఇంత వర్షం నీరు ఎక్కడి నుంచి వచ్చిందని తేరుకునే లోపే కాలనీలోని లోతట్టు ప్రాంతాల్లోకి వరద నీరంతా వచ్చి చేరింది. రాత్రంతా ఇళ్లలోకి చేరిన నీటిని ఎత్తిపోసేందుకు ప్రజలు ఇబ్బందులు పడ్డారు.



# భూకంపాల దేశం..అఫ్ఘానిస్థాన్

అఫ్ఘానిస్థాన్‌లో భూకంప తీవ్రత రిక్టర్ స్కేల్‌పై 6.0. కానీ.. ప్రాణ, ఆస్తి నష్టం భారీగా వాటిల్లింది. ఇంతకంటే ఎక్కువ తీవ్రతతో వచ్చిన భూకంపాల్లో కూడా మరణాలు ఈ స్థాయిలో ఉండవు. మరి ఈ భూకంపంలో ఎందుకంత మంది మృత్యువాతకు గురయ్యారు? దీనికి కారణం.. భూకంప కేంద్రం కేవలం 8 కిలోమీటర్ల లోతులోనే ఉండటం. 0-70 కిలోమీటర్ల లోతులో వచ్చే భూకంపాల్లో తీవ్రత అత్యధికంగా ఉంటుంది. వీటిలో ప్రకంపనలు ఎక్కువ దూరం ప్రయాణించవు. దీంతో అవి తమ శక్తినంతా తక్కువ విస్తీర్ణంలోనే చూపుతాయి. ఆదివారం రాత్రి జరిగిన అఫ్గాన్ భూకంపంలోనూ అదే జరిగింది.

# ఉపరాష్ట్రపతి ఎన్నికలపై కసరత్తు



**8న ఎన్‌డిఎ ఎంపిలకు ప్రధాని విందు**

న్యూఢిల్లీ: ఉపరాష్ట్రపతి ఎన్నికకు మరికొద్ది రోజులు మాత్రమే ఉండటంతో తమ అభ్యర్థి గెలుపు కోసం బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే తుది వ్యూహానికి కసరత్తు చేస్తోంది. కూటమికి చెందిన 425 మంది ఎంపీలు హాజరై 100 శాతం ఓటింగ్ జరిగేలా చూసేందుకు కసరత్తు చేస్తోంది. ప్రతి రాష్ట్రం నుంచి ఎన్డీయే ఎంపీలు తమ ఓటు-హక్కు వినియోగించుకునేందుకు ఢిల్లీకి తీసుకు వచ్చే బాధ్యతను పలువురు మంత్రులు, ఎంపీలపై ఉంచినట్టు-పార్టీ వర్గాలు తెలిపాయి. సెప్టెంబర్ 9న ఉపరాష్ట్రపతి ఎన్నిక జరుగనుండగా దీనికి ఒకరోజు ముందు సెప్టెంబర్ 8న ఎన్డీయే ఎంపీలందరికీ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ డిన్నర్ ఇవ్వనున్నారు. ఓటింగ్ పక్రియపై అవగాహన కోసం ఎంపీలందరికీ మూడు రోజుల పాటు- వర్క్‌షాప్‌ను ఎన్డీయే కూటమి నిర్వహించనుంది. బ్యాలెట్‌ను కరెక్ట్‌గా మార్క్ చేయడం, ఎన్నికల అధికారికి ఇచ్చే పెన్‌ను తప్పనిసరిగా ఉపయోగించడం, చెల్లని ఓట్లకు అవకాశం ఇవ్వకుండా ఏవిధంగా బ్యాలెట్‌ను సరిగా ఫోల్డ్ చేయాలనే దానిపైన వర్క్‌షాప్‌లో వివరిస్తారు. సీక్రెట్ బ్యాలెట్ ఎన్నిక కావడంతో విప్ అనేది వర్తించదు. ఆ దృష్ట్యా చెల్లని ఓట్లను, క్రాస్ ఓటింగ్‌ను నిరోధించడంపై ఎన్డీయే ప్రధానంగా దృష్టి సారిస్తోంది. తమకున్న 425 ఎంపీల బలానికి తోడు అదనపు మద్దతు పొందేందుకు కూడా కూటమి నేతలు ప్రయత్నాలు సాగిస్తున్నారు. అభ్యర్థి గెలుపునకు అవసరమైన మెజారిటీ- మార్క్ 391 ఓట్లు- కాగా, ఎన్డీయేకు 425 ఓట్ల బలం ఉంది. 11 మంది ఎంపీలున్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇప్పటికే ఎన్డీయేకు మద్దతు ప్రకటించింది. కాగా, ఎన్డీయే ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా మహారాష్ట్ర ప్రస్తుత గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ బరిలో ఉండగా, ఆయనపై పోటీ-కి సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి బి.సుదర్శన్ రెడ్డిని విపక్ష .

# విజినరీ లీడర్ చంద్రబాబు నాయుడు



అమరావతి: పాలనాదక్షత, ముందుచూపు చంద్రబాబు ప్రత్యేకతలని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు.ఆయనకు విజన్ ఉందని, అందుకు అనుగుణంగా పనిచేస్తారని అన్నారు. భవిష్యత్తును ఊహించి ప్రణాళికాబద్ధంగా దూరదృష్టితో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన దార్శనికుడు ఏపీ సీఎం చంద్రబాబు అని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. ముఖ్యమంత్రిగా తొలిసారి ప్రమాణం చేసి నేటికి 30 ఏళ్లు పూర్తయిన సందర్భంగా చంద్రబాబుకు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. పాలనాదక్షతతో ఆయన చేపట్టిన కార్యక్రమాలు, సంస్కరణలు తెలుగు రాష్ట్రాల అభివృద్ధిని పరుగులు పెట్టించాయని ప్రశంసించారు. రెండు తెలుగు రాష్ట్రాల అభివృద్ధిలో చంద్రబాబు ముద్ర చిరస్మరణీయ మన్నారు. పాలనలో ఎన్ని ప్రతికూలతలు ఎదురైనా వాటిని సవాళ్లుగా స్వీకరించి ముందడుగు వేశారన్నారు. హైదరాబాద్‌ను ఐటీ రంగానికి కేరాఫ్ అడ్రస్‌గా మార్చిన ఘనత చంద్రబాబుదే. ఆయన ఐటీ-కి పెద్దపీట వేయడంతోనే తెలుగు రాష్ట్రాల్లో మారుమూల గ్రామాల నుంచి ఐటీ- ఉద్యోగులు వచ్చారు. రైతు బజార్ల ఏర్పాటు-, డ్వాక్రా సంఘాల స్థాపన, పేదలకు వెలుగు ప్రాజెక్ట్, మీసేవా కేంద్రాలు ఏర్పాటు-వంటి నూతన ఆవిష్కరణలు ఆయన ముందుచూపును తెలియచేస్తాయి. రాష్ట్ర విభజన అనంతరం క్లిష్ట సమయంలో ఆంధ్రప్రదేశ్ సీఎంగా బాధ్యతలు చేపట్టి.. రాజధాని లేని రాష్ట్రాన్ని ముందుకు తీసుకువెళ్లేందుకు ప్రణాళికాబద్ధంగా సాగారు. 2024లోనూ మరింత క్లిష్ట పరిస్థితుల్లో పాలన పగ్గాలు తీసుకున్నారు. కఠిన సవాళ్లు ముందున్నా దృఢ చిత్తంతో పాలన వ్యవస్థను ముందుకు తీసుకువెళ్తున్నారు. రాష్ట్రానికి సీఎంగా కేంద్రంతో సత్సంబంధాలు కొనసాగిస్తూ అభివృద్ధి పనులు, వివిధ ప్రాజెక్టులకు నిధులు సాధించడం చంద్రబాబు నాయకత్వ లక్షణాలు తెలియచేస్తాయి. పాలన వ్యవహారాల్లో సాంకేతికతను వినియోగిస్తూ, ప్రజలకు సత్వర సేవలు అందేలా చేస్తున్నారు. దార్శనికత కలిగిన చంద్రబాబు నిర్దేశకత్వంలో మేం ఏపీ అభివృద్ధికి నిబద్ధతతో పని చేస్తున్నామని పవన్ తెలిపారు.

# మహిళల అభివృద్ధిలో తెలంగాణ రోల్ మోడల్




హైదరాబాద్: మహిళల ఆర్థిక, సామాజిక అభివృద్ధిలో దేశంలోనే తెలంగాణను రోల్ మోడల్ గా నిలిపేందుకు ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. సోమవారం ప్రజాభవన్ లో మహిళలకు సంచార చేపల విక్రయ వాహనాల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. మహిళల అభివృద్ధి కోసం చేపట్టిన కార్యక్రమాలను చూసేందుకు దేశంలోని అన్ని రాష్ట్రాల వారు తెలంగాణ రాష్ట్రానికి వచ్చే పరిస్థితిని రాష్ట్రంలో ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలోని 46 వేల చెరువులు చేప పిల్లల పెంపకానికి 122 కోట్లు- విడుదల చేశామని డిప్యూటీ- సీఎం తెలిపారు. రాబోయే రోజుల్లో రాష్ట్రంలో చేప, రొయ్య పిల్లల పెంపకం బాధ్యతలను స్వయం సహాయక సంఘాల మహిళలకు అప్పగిస్తామని ప్రభుత్వం ఆ మేరకు కార్యాచరణ రూపొందిస్తుందని డిప్యూటీ- సీఎం తెలిపారు. మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు వారి తో సోలార్ పవర్ ఎ÷-లాంట్ లు ఏర్పాటు- చేయించి ప్రభుత్వమే వారి నుంచి విద్యుత్ కొనుగోలు చేసి ఆదాయం సమకూర్చే కార్యక్రమం చేపట్టిందని తెలిపారు. హైదరాబాద్ మహానగరంలో మహిళల చేత పెద్ద ఎత్తున వ్యాపారం చేయించే ఆలోచనలో ప్రభుత్వం ఉందని తెలిపారు. ఐదు సంవత్సరాల కాలంలో రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీ-శ్వరులుగా తీర్చిదిద్దేందుకు మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు అందజేస్తున్నామని తెలిపారు. ప్రతి సంవత్సరం 20 వేల కోట్లు వడ్డీ లేని రుణాలు పంపిణీ చేయాలని ఇందిరమ్మ ప్రభుత్వం నిర్ణయించి మొదటి సంవత్సరంలో అందరి అంచనాలను తలకిందులు చేస్తూ 21,600 కోట్లు- వడ్డీ లేని రుణాలు పంపిణీ చేసినట్టు- తెలిపారు. హై-టె-క్ సిటీ- పక్కన శిల్పారామం వద్ద విలువైన స్థలాన్ని రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంఘాలకు ఇచ్చి ఆర్థికంగా వారిని ప్రోత్సహిస్తుందని డిప్యూటీ- సీఎం తెలిపారు. అన్ని జిల్లాల్లో డ్వాక్రా బజార్లో ఏర్పాటు- ఆలోచనలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని తెలిపారు. రాష్ట్ర మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకొని ప్రపంచంతో పోటీ- పడాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాల రూపంలో ఇచ్చే ప్రతి రూపాయి రాష్ట్ర జిడిపి పెరుగుదలకు దోహదపడుతుందన్న నమ్మకతో ఉన్నామని తెలిపారు. గత పది సంవత్సరాలు పరిపాలించిన వారు స్వయం సహాయ సంఘాల సభ్యులను గాలికి వదిలేశారు ప్రజా ప్రభుత్వం రాగానే వారిని ఆర్థికంగా నిలబెట్టేందుకు పెద్ద ఎత్తున సంక్షేమ కార్యక్రమాలు చేపట్టినట్టు- తెలిపారు. బలమైన కుటుంబ వ్యవస్థ కేవలం మహిళల ద్వారానే సాధ్యమవుతుంది అన్నారు. ?కార్యక్రమంలో క్రీడలు పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు- సాయికుమార్, ఊ౹హ సీఈఓ దివ్య తదితరులు పాల్గొన్నారు.

# ఓట్ చోరీపై హైడ్రోజన్ బాంబు పేలుస్తా

**పాట్నాలో ఓటర్ అధికార్ యాత్ర ముగింపు**

**మరోమారు మోడీపై రాహుల్ విమర్శలు**



పాట్నా:ఓట్ల చోరీ విషయంలో ఇటీవల అణుబాంబు పేల్చామని.. త్వరలోనే మరింత శక్తిమంతమైన హైడ్రోజన్ బాంబు పేలుస్తామని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు. దీని తర్వాత ప్రధాని మోదీ గడ్డు పరిస్థితులు ఎదుర్కొంటారన్నారు. 'ఓటర్ అధికార్ యాత్ర ముగింపు సందర్భంగా పట్నాలో నిర్వహించిన కార్యక్రమంలో రాహుల్ ఈ మేరకు వ్యాఖ్యానించారు. రాజ్యాంగాన్ని దెబ్బతీసేందుకు భాజపాకు అనుమతించబోం. అందుకే ఈ యాత్ర నిర్వహించాం. దీనికి ప్రజల నుంచి అద్భుతమైన స్పందన వచ్చింది. మహారాష్ట్రలో, కర్ణాటకలో ఓట్ల చోరీ జరిగిందని ఆధారాలు సహా చూపించాం. ఓట్ల చోరీ అంటే.. హక్కుల చోరీ, ప్రజాస్వామ్య చోరీ, ఉపాధి చోరీ అన్నట్లే. ఈ వ్యవహారంలో త్వరలోనే హైడ్రోజన్ బాంబు పేల్చనున్నాం అని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. ఓటరు అధికార్ యాత్ర' ముగింపు సందర్భంగా 'ఇండియా' కూటమి నేతలు పట్నాలో నిర్వహించిన 'గాంధీ సే అంబేడ్కర్' మార్చ్‌ను పోలీసులు మార్గమధ్యంలో అడ్డుకున్నారు. దీంతో నేతలు అక్కడే ప్రసంగించారు. బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రధాని మోదీ ఓట్ల చోరీ ద్వారా గెలవడానికి యత్నిస్తున్నారని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆరోపించారు. ఎన్డీయే డబుల్ ఇంజిన్ ప్రభుత్వం ఓడిపోతుందన్నారు. బిహార్‌లో త్వరలో అసెంబ్లీ ఎన్నికల వేళ.. రాహుల్ గాంధీ 'ఓటరు అధికార్ యాత్ర' చేపట్టారు. ఆగస్టు 17న ససారాంలో మొదలైన ఈ యాత్ర.. 25 జిల్లాల్లోని 110 అసెంబ్లీ నియోజకవర్గాల మీదుగా 1,300 కి.మీ. మేర కొనసాగింది. బిహార్‌లో ఓటర్ల జాబితా 'ప్రత్యేక సమగ్ర సవరణ' పక్రియ మొదలు మహిళా, రైతు సమస్యలు, నిరుద్యోగం, ద్రవ్యోల్బణం, పారిశ్రామికాభివృద్ధి వంటి అంశాలను లేవనెత్తుతూ స్థానికులకు చేరువయ్యే ప్రయత్నం చేశారు. ఓట్ల దొంగతనం ద్వారానే బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచేందుకు ప్రధాని మోడీ ప్రయత్ని స్తున్నారు. ఓటర్ చోరీ చేసే మోడీ కేవలం భారత్‌కే పరిమితం కాలేదు. ఆయన బీజింగ్‌కు కూడా చేరుకున్నారు. కానీ చైనాలో, అమెరికాలో కానీ.. మోడీని ఓటు దొంగ అని.. సింహాసనాన్ని వదిలేయండి అనే అక్కడి ప్రజలు అంటున్నారు అని రాహుల్ అన్నారు. బీహార్‌లో చేపట్టిన ఎస్ఐఆర్ పక్రియపై తాను హైడ్రోజన్ బాంబు పేల్చబోతున్నట్లు- హెచ్చరించారు. మహాత్మాగాంధీని హత్య చేసిన శక్తులే ఇప్పుడు రాజ్యాంగాన్ని హత్య చేయడానికి ప్రయత్నిస్తున్నాయి. ఏం జరిగినా.. రాజ్యాంగాన్ని హత్య చేయడానికి అనుమతించము. బీహార్ ఒక విప్లవాత్మక రాష్ట్రం. ఇది దేశం మొత్తానికే ఒక సందేశాన్ని పంపింది. మేము ఓటు- దొంగతనం జరగనివ్వము అని రాహుల్ అన్నారు. బీహార్ ప్రజలు తమ ఓటు- హక్కును కాపాడుకోవడానికి అప్రమత్తంగా ఉండాలని లేకుంటే.. మోడీ, అమిత్‌షాలు మిమ్మల్ని ముంచేస్తారని ఖర్గే హితవు పలికారు. నేడు ఆయన ఓటర్ అధికార్ యాత్ర ముగింపు సందర్భంగా ఏర్పాటు- చేసిన సభలో ఆయన మాట్లాడుతూ.. 'ప్రధాని మోడీకి దొంగతనం చేసే అలవాటు ఉంది. ఆయన ఓట్లను, డబ్బును దొంగిలిస్తారు. అలాగే దేశంలోని బ్యాంకులను దోచుకున్న తర్వాత భారత్ నుంచి పారిపోయిన వారిని వారు జాగ్రత్తగా చూసుకుంటారని ఆయన అన్నారు. ప్రధాని మోడీ జరగబోయే బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఓట్ల చోరీతో గెలిచేందుకు ప్రయత్నిస్తున్నారు. మీరు అప్రమత్తంగా ఉండండి. మీరు అప్రమత్తంగా లేకపోతే.. మోడీ, అమిత్ షాలు మిమ్మల్ని ముంచేస్తారు అని ఖర్గే అన్నారు. స్వాతంత్యం÷-ర వచ్చిన తర్వాత బాబాసాహెబ్ అంబేద్కర్, జవహర్‌లాల్ నెహ్రూ, మహాత్మాగాంధీలు దేశానికి ఓటు- హక్కుని తెచ్చారు.

# విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం కలెక్టరేట్ ముట్టడి

**దేవరకొండ,సెప్టెంబర్ 01,మన సాక్షి :**



ఇంటర్మీడియట్ విద్యార్థుల స్కాలర్షిప్,ఫీజు రీయింబర్స్మెంట్ల పెండింగ్ బకాయిలు, సంక్షేమ హాస్టళ్ళ సమస్యలు ఇంకా ఇతర విద్యార్థి సమస్యల పరిష్కారం కోసం మంగళవారం నల్గొండ జిల్లా కలెక్టరేట్ ముట్టడికి విద్యార్థి సంఘం ఎస్ఎఫ్ఐ పిలుపునిచ్చింది. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ దేవరకొండ డివిజన్ కమిటీ విద్యార్థులకు విజ్ఞప్తి చేసింది. సోమవారం దేవరకొండలో జరిగిన ఎస్ఎఫ్ఐ ముఖ్య కార్యకర్తల సమావేశంలో డివిజన్ కార్యదర్శి బుడిగ వెంకటేష్ హాజరై మాట్లాడుతూ రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థులకు సంబంధించిన రూ. 8,150 కోట్లకు పైగా స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు పెండింగ్లో ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు నక్క గణేష్, రామావత్ రాజేష్, రోహిత్, అఖిల్, రామలింగం, అనిల్, శివరాం, పి.మునేష్,ప్రశాంత్, శివ, తిరుమలేష్, మహేందర్, చరణ్ తదితరులు పాల్గొన్నారు. ఈ ముట్టడి కార్యక్రమంలో విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని ఎస్ఎఫ్ఐ నాయకులు పిలుపునిచ్చారు.

## వేలం పాటలో లడ్డు దక్కించుకున్న శ్రీకాంత్ రెడ్డి

**రామసముద్రం,సెప్టెంబర్ 01,మన సాక్షి:**



అన్నమయ్య జిల్లా రామసముద్రం మండలం చొక్కాండ్లపల్లె గ్రామ పంచాయతీ పురాండ్ల పల్లె గ్రామంలో ఆరు రోజులు గా పూజలందు కుని సోమవారం పురాండ్లపల్లె గ్రామంలో వినాయక స్వామి లడ్డు వేలం పాటలో శ్రీకాంత్ రెడ్డి,రవికుమార్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, ఈశ్వర్ రెడ్డి,రామ్మోహన్ రెడ్డి వేలం పాటలో పాల్గొన్నారు. వేలం పాట పాడగా పురాండ్ల పల్లె గ్రామానికి చెందిన శ్రీకాంత్ రెడ్డి ఒక లక్ష్మ పదివేలకు దక్కించు కున్నారు. ఈ కార్యక్రమంలో వినాయక చవితి ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొని వేలం పాటలో దక్కించుకున్న శ్రీకాంత్ రెడ్డికి గజమాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక గ్రామపెద్దలు ప్రజలు పాల్గొన్నారు.

## సిపిఎస్ విధానం రద్దు చేయాలని నిరసన



**శాలిగౌరారం,సెప్టెంబర్ 01,మన సాక్షి:**

ప్రభుత్వ ఉద్యోగుల పెన్షన్ అమలులో భాగముగా సి.పి.యస్. విధానమును రద్దు చేసి ఓ.పి.యస్. విధానమును అమలు చేయవలసిందిగా పంచాయతీ రాజ్ ఉద్యోగులు నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన వ్యక్తం చేశారు.తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగ సంఘాల ఆదేశాల మేరకు సోమవారం, మండల ప్రజా పరిషత్ శాలిగౌరారం కార్యాలయంలో మధ్యాహ్న భోజన సమయములో ఎంపీడీఓ జి. జ్యోతి లక్ష్మి,అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ అందరికీ పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని సిపిఎస్ విధానం రద్దు చేయాలని కోరారు.ఈ కార్యక్రమములో మండల ప్రజా పరిషత్ కార్యాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ తీరుకు వ్యతిరేకంగా నిరసన బైక్ ర్యాలీ



**చౌటుప్పల్,సెప్టెంబర్ 01,మన సాక్షి:**

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సమస్యలను గాలికొదిలేసి, కేవలం కాలేశ్వరం కమిషన్ల పేరిట కేసీఆర్ నీ ఇబ్బంది పెట్టడానికి రాజకీయ కక్షతో వ్యవహరిస్తున్న నేపథ్యంలో మునుగోడు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి నాయకత్వంలో చౌటుప్పల్ లో భారీ నిరసన బైక్ ర్యాలీ నిర్వహించబడింది. వందలాది మంది కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొని కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై గళమెత్తారు. అసెంబ్లీలో కాలేశ్వరం కమిషన్ పీసీ ఘోష్ ఇచ్చిన 600 పేజీల నివేదికను కేవలం 60 పేజీలుగా మార్చి, కేసీఆర్ గారిపై తప్పుడు ఆరోపణలు మోపడం పై తీవ్ర నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ “ప్రజల సమస్యలు పరిష్కరించడం మానేసి, కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం రాజకీయ ప్రతీకారానికి పరిమితమైపోయింది.రైతులు ఎరువుల కోసం, యువత ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్నారు.కానీ కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం తప్పుడు ఆరోపణలతో కేసీఆర్ నీ ఇబ్బంది పెట్టడమే లక్ష్యంగా పెట్టుకుంది.పీసీ ఘోష్ నివేదికను తారుమారు చేయడం ద్వారా కాంగ్రెస్ పార్టీ నిజాన్ని దాచిపెట్టాలని చూస్తోంది. తెలంగాణ ప్రజలతో కలిసి ఈ అన్యాయానికి వ్యతిరేకంగా మా పోరాటం మరింత ఉధృతం అవుతుందనీ మాజీ ఎమ్మెల్యే కుసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని గట్టిగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు అందోజు శంకరాచారి,తెలంగాణ సర్పంచుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు సుర్వి యాదయ్య గౌడ్,మునుగోడు నియోజకవర్గ బిఆర్ఎస్పై ప్రధాన కార్యదర్శి ఆడేపు సురేష్,మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఓటు చోరీ పై ఆధారాలు బయటపెట్టాలి

**దేవరకొండ,సెప్టెంబర్ 01,మన సాక్షి :**



దేశంలో జరుగుతున్న ఓటు చోరీపై ఎన్నికల కమిషన్ (ఈసీ) ప్రజల ముందు స్పష్టమైన ఆధారాలు ఉంచాలని ఎన్ఎస్యూఐ జాతీయ సోషల్ మీడియా కోఆర్డినేటర్ పానుగంటి శ్రీకాంత్ డిమాండ్ చేశారు. నిష్పక్షపాతంగా ఉండాల్సిన ఈసీ, బీజేపీతో చేతులు కలిపి ఓటు దోపిడీకి పాల్పడిందని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ ఈ కుంభకోణాన్ని దేశం దృష్టికి తీసుకొచ్చారని ఆయన పేర్కొన్నారు.రాహుల్ గాంధీ ప్రారంభించిన ఓటు చోరీ హటావో ప్రజాస్వామ్యం బచావో ఉద్యమానికి మద్దతుగా ఎన్ఎస్యూఐ జాతీయ అధ్యక్షుడు వరుణ్ చౌదరి,తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు యాదవల్లి వెంకటస్వామి పిలుపు మేరకు దేవరకొండలో పోస్ట్ కార్డు ఉద్యమం నిర్వహించారు. పట్టణంలోని భవిత డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్యూఐ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు, కార్యకర్తలు రాష్ట్రపతికి పోస్ట్ కార్డులు పంపారు.ఈ సందర్భంగా పానుగంటి శ్రీకాంత్ మాట్లాడుతూ రాజ్యాంగాన్ని కాపాడడం ప్రతి పౌరుడి బాధ్యత అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఎలుక జలంధర్ గౌడ్, అజయ్ నందా, కుంభం మధు గౌడ్, ఆంజనేయులు, రాజు, రాకేష్, రాఘవేందర్, ఇతర నాయకులు,విద్యార్థులు, ఎన్ఎస్యూఐ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలు పరిష్కరించాలి

**కేతేపల్లి సెప్టెంబర్ 01,మన సాక్షి:**



కేతేపల్లి మండలంలోని ప్రజా సమస్యలన్నింటిని పరిష్కరించాలని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బొజ్జ చిన్న వెంకులు అన్నారు. సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో మండలంలోని గ్రామాల్లో ప్రజా సమస్యలపై సర్వే నిర్వహించి, మండల కార్యదర్శి చింతపల్లి లూర్దు మారయ్య అధ్యక్షతన కేతేపల్లి తాసిల్దార్ కార్యాలయం ముందు సోమవారం ధర్నా కార్యక్రమం నిర్వహించి తాసిల్దారు కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ ఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బోజ చిన్న వెంకులు మాట్లాడుతూ మండలంలోని 16 గ్రామ పంచాయతీలో పారిశుద్ధ్యం వ్యవస్థ లోపించి డ్రైనేజీల్లో పూడిక తీయక పోవడంతో దోమల బెడద ఎక్కువై ప్రజలు మలేరియా డెంగ్యూ లాంటి విష జ్వరాల బారిన పడతా ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మండల కేంద్రం నుంచి ఎర్రమట్టి బొందల మీదుగా చెరుకుపల్లి పోయేటటువంటి రోడ్డు బీటీ చేయాలని,మండల కేంద్రం నుంచి కొండ కింది గూడెం వరకుఉన్న లింకు రోడ్డుని భీటి చేయాలని, మూసి నుంచి కాసనగోడు వరకు గల రోడ్డును బీటీ చేయాలని, మండలంలోని అన్ని లింకు రోడ్లను బీ.టీ రోడ్లు వేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల నాయకులు లకపాక రాజు, కోట లింగయ్య, కర్ర బాలయ్య, గుండ గాని భాగ్యమ్మ, గాదె సత్తిరెడ్డి, అయ్యన్న, నీలం సైదులు, జనగాం ఎల్లయ్య, వెంకన్న, విజయ్, లింగయ్య పాల్గొన్నారు

## విద్యుత్ సమస్య తీర్చిన ఎమ్మెల్యే

**మాడుగులపల్లి,సెప్టెంబర్ 01,మన సాక్షి:**



మాడుగులపల్లి మండలంలోని గజలాపురం గ్రామంలో విద్యుత్ లూజ్ పోల్స్ సమస్య ఉండడంతో వారం రోజుల క్రితం నాగార్జునసాగర్ ఎమ్మెల్యే జై వీర్ రెడ్డికి గ్రామ కాంగ్రెస్ నాయకులు తెలపగా వెంటనే స్పందించి విద్యుత్ అధికారులతో మాట్లాడి ఆదేశించగా సోమవారం గ్రామానికి వచ్చి 30 లూజ్ పోల్స్ వేయడం జరిగింది. సమస్య తెలపగానే ఎమ్మెల్యే స్పందించి వెంటనే సమస్య తీర్చినందుకు గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పోలగాని సైదులు,ఉగ్గిడి సత్యనారాయణ,సింగం కార్తీక్, మద్దిరాల అనిల్ రెడ్డి, జక్క నాగయ్య, మండల నాయకులు నాగచారి,మాజీ సర్పంచ్ బారి కొండయ్య ,మహేష్, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## చామలేడులో ఘనంగా అన్నదాన వితరణ

**గుర్రంపోడు, సెప్టెంబర్ 01, మన సాక్షి:**



గుర్రంపోడు మండలం చామలేడు గ్రామంలో శ్రీ శ్రీ ఉమామహేశ్వర ఆలయ ప్రాంగణంలో గణేష నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన గణేశుడి వద్ద నిత్యం ప్రత్యేక పూజలు గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. పూజల అనంతరం గత సంవత్సరం లడ్డు దక్కించుకున్న ముదుసు అంజయ్య-సైదమ్మ దంపతులకు ఘనంగా గ్రామస్తులు సన్మానించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## సమీక్ష సమావేశం

**కంగ్టి, సెప్టెంబర్ 01,మన సాక్షి :**



సంగారెడ్డి జిల్లా మండల కేంద్రమైన కంగ్టి ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం పంచాయతీ కార్యదర్శులు, టెక్నికల్ అసిస్టెంట్స్, ఫీల్డ్ అసిస్టెంట్స్, మేట్స్, ఏపీవో నర్సింలు,ఎంపిఓ సుభాష్ తో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉపాధి హామీలో ప్లాంటేషన్ ఆక్టివిటీస్ పనుల జాతరలో చేపట్టిన పనులు పూర్తి, ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించిన ప్రేమ్ మినిస్టర్ ఆవాస్ యోజన యాప్ ని అప్డేట్ చేసుకోవాలి. అనంతరం గ్రామపంచాయతీలలో వార్డ్ వైస్ ఓటర్ లిస్ట్ కన్ఫర్మేషన్, సుదీర్ఘంగా చర్చించి వెంటనే పనులన్నింటినీ పూర్తి చేయాలని ఆదేశించారు. మొక్కలు నాటడం పేమెంట్ పూర్తి చేయాలి.క్యాంటీన్ షెడ్, గోట్ షెడ్డు, పౌల్ట్రీ షడ్ల, సోక్ ఫిట్స్ నిర్మాణం లాంటి పనులు త్వరగా పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శులు, అధికారులు తదితరులు ఉన్నారు.

## స్థానిక సమస్యలపై కమ్యూనిస్టుల పోరుబాట

**అర్వపల్లి,సెప్టెంబర్ 01,మన సాక్షి:**



మండల కేంద్రమైన జాజిరెడ్డిగూడెం లో వాటర్ ప్లాంట్ పనిచేయక ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు పులుసు సత్యం అన్నారు. సోమవారం ప్రజా సమస్యలపై పోరుబాట కార్యక్రమా%శీ% లో భాగంగా జాజిరెడ్డిగూడెం లో ఉన్న సమస్యలను స్థానిక అధికారులకు తెలియజేశారు. వాటర్ ప్లాంట్ రిపేరు, మురికి కాల్వల అపరిశుభ్రత, దోమల బెడద, వీధి కుక్కల బెడద, లపై అధికారులకు తెలియజేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి వజ్జ శ్రీనివాస్, మండల కమిటీ సభ్యుడు శిగ వెంకన్న, గ్రామ శాఖ కార్యదర్శి కొమ్ము విజయకుమార్, శిగ రవికుమార్, చిన్నబోయిన వీరయ్య, చిన్నబోయిన గంగయ్య, రవి పైడిమర్రి శేఖర్, శిగ శ్రీకాంత్ గౌడ్, ఇందిరమ్మ నాగమ్మ పిచ్చమ్మ పాల్గొన్నారు.

## సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ కు వినతి

**సూర్యాపేట,సెప్టెంబర్ 01,మన సాక్షి:**



సూర్యాపేట మున్సిపల్ 30వ వార్డులో కొత్త బస్టాండ్ దగ్గర నుండి హైటెక్ బస్టాండ్ వెనుక భాగమునా సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలనీ కోరుతూ జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ కు మునిసిపల్ మాజీ బిజేపి ఫ్లోర్ లీడర్ పలస మహాలక్ష్మి-మల్సూర్ గౌడ్ లు వినతి పత్రం అందజేశారు. శ్రీ శ్రీ నగర్ జాతీయ రహదారికి సమీపంలో ఉన్నందున అంతర్రాష్ట్ర దొంగలు, చైన్ స్నాచింగ్ లు,దొంగతనాలు ఎక్కువగా జరుగుచున్నవని దీనితో ప్రజలు తీవ్ర భయభ్రాంతులకు గురవుతున్నారని అన్నారు.గత 2023-24 ఆర్థిక సంవత్సరంలో ఎంపీ నిధులనుండి సూర్యాపేట మునిసిపాలిటీలోని శ్రీ శ్రీ నగర్-వార్డ్ నెం.30లో సి సి కెమెరాల ఏర్పాటు కొరకు అంచనా. ధర. 3.00 లక్షల స్థానం ఏజెన్సీ పేరు ఎంపీడీఓ సూర్యాపేటకు మంజూరు అయ్యాయన్నారు.ఇట్టి పని గురించి సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని 30 వ వార్డు ప్రజల ఇబ్బందులను గుర్తించి సీసీ కెమెరాలను ఏర్పాటు చేసేలా కృషి చేయాలనీ జిల్లా కలెక్టర్ ను కోరారు.

## కాంగ్రెస్ ప్రభుత్వ తీరుకు వ్యతిరేకంగా నిరసన

**సంస్థాన్ నారాయణపురం,సెప్టెంబర్ 01,మన సాక్షి:**



కాళేశ్వరం ప్రాజెక్ట్ పైన,అపర భగీరథుడు కేసీఆర్ పై కాంగ్రెస్ పార్టీ చేస్తున్న కుట్రలకు నిరసనగా సంస్థాన్ నారాయణపురం బిఆర్ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు నర్రి నర్సింహ్మా ఆధ్వర్యంలో నల్ల కండువాలు ధరించి మండల కేంద్రం లో నిరసన తెలిసిన బీఆర్ఎస్ శ్రేణులు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సమస్యలను గాలికి వదిలేసి కేవలం కాలేశ్వరం కమిషన్ల పేరిట మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నీ ఇబ్బంది పెట్టడానికి రాజకీయ కక్షతో వ్యవహరిస్తుందని. కాలేశ్వరం పై తప్పుడు ఆరోపణలతో కేసీఆర్ నీ ఇబ్బంది పెట్టడమే లక్ష్యంగా కాంగ్రెస్ సర్కార్ వ్యవహరిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు తెలంగాణ భిక్షం,రాచకొండ గిరి,జనగాం మాజీ ఎంపీటీసీ గడ్డం పెంటయ్య, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు ఎదటి తిరుమలేష్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అన్నిదానాల్లో..అన్నదానం గొప్ప



**సూర్యాపేట,సెప్టెంబర్ 01,మన సాక్షి:**

అన్ని దానాల్లోకెల్లా అన్నదానం గొప్పదని మాజీ కౌన్సిలర్,మాజీ మున్సిపల్ కో ఆప్షన్ మెంబర్ బత్తుల ఝాన్సీ రమేష్ అన్నారు. జిల్లా కేంద్రంలోని 43వ వార్డ్ నెహ్రూ నగర్ లో మాజీ కౌన్సిలర్ బత్తుల ఝాన్సీ రమేష్ సౌజన్యంతో జరుగుతున్న గణేష్ నవరాత్రి ఉత్సవాల 37వ వార్షికోత్సవం సందర్భంగా నెలకొల్పిన వినాయకుని విగ్రహం వద్ద సోమవారం డాక్టర్ కందుల శ్రీరామ్ కుమార్ స్రవంతి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 37 సంవత్సరాలుగా గణేష్ నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ప్రతి ఒక్కరూ వినాయక చవితి వేడుకలను భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలన్నారు.ఉత్సవ కమిటీ వారికి సహకరిస్తున్న దాతలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దాతలు మట్టపల్లి లింగయ్య సత్యవతి, యాపాల వెంకటరెడ్డి అరవింద, బత్తుల కౌసల్య దశరథ, మహమ్మద్ రఫీ కరీమున్నీసా బేగం, పటేల్ వంశీకృష్ణారెడ్డి, మాందాసు కిరణ్ గౌడ్ లక్ష్మి, బత్తుల వెంకటరాజు రమణమ్మ, సుంకర సందీప్ శ్రావణి, పర్వీన్ బేగం,సభ్యులు బత్తుల నాగరాజు, మెకానిక్ మస్తాన్, వెంకన్న, రఘు, శ్రీనివాస్, లింగయ్య, రమణి, రమణ, ప్రమీల, నిర్మల, రేణుక తదితరులు పాల్గొన్నారు.

# కాళేశ్వరం పై కాంగ్రెస్ పార్టీ కుట్ర

**- బిఆర్ఎస్ భారీ ధర్నా**

**నల్లగొండ,సెప్టెంబర్ 01,మన సాక్షి:**



కాళేశ్వరం పై కాంగ్రెస్ పార్టీ కుట్రలు చేస్తూ దర్యాప్తును సిబిఐ అప్పగించిందని ఆరోపిస్తూ దానికి నిరసనగా బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం స్థానిక గడియారం సెంటర్ వద్ద బీహార్ ఎస్ శ్రేణులు భారీ ధర్నా నిర్వహించారు. బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం నుండి ర్యాలీగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ గడియారం సెంటర్ చేరుకుని అక్కడ ధర్నా చేశారు ధర్నాను ఉద్దేశించి మాజీ జెడ్పీ చైర్మన్ బండా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం కుటిల రాజకీయాన్ని ప్రదర్శిస్తున్నదని కెసిఆర్ పై ఎన్ని కుట్రలు పన్నినా ప్రజల మద్దతుతో తిప్పికొడతామని ఇప్పటికే ప్రజల్లో ప్రభుత్వం మద్దతు కోల్పోయిందని, తీవ్ర వ్యతిరేకత ప్రభుత్వంపై ఏర్పడిందని దాన్ని మరల్చటానికే కాళేశ్వరం డ్రామా ఆడుతుందని అన్నారు.

మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి మాట్లాడుతూ నిన్నటిదాకా సీబీఐని విమర్శించిన, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నేడు అదే సిబిఐకి కాళేశ్వరం పై కుట్రపూరితంగా విచారణకు ఇవ్వాలని అసెంబ్లీలో తీర్మానించారని ఈ వ్యవహారం మొత్తం ఒక కుట్రపూరితంగా జరుగుతుందని ప్రజలందరూ అనుమానిస్తున్నారని ఎటువంటి విచారణనైనా తమ నాయకులు ఎదుర్కొంటారని కంచర్ల అన్నారు. బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చీరా పంకజ్ యాదవ్, రాష్ట్ర కార్యదర్శి నిరంజన్ వలి,మాజీ ఆర్ వో మాలే శరణ్య రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షులు రేగట్టే మల్లికార్జున రెడ్డి, నల్గొండ మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి, మాజీ ఫ్లోర్ లీడర్ అభిమన్యు శ్రీనివాస్ కనగల్ సింగిల్ విండోస్ చైర్మన్ వంగాల సహదేవరెడ్డి, మాజీ ఎంపీపీ ఎస్ కే కరీం పాషా, సింగం రామ్మోహన్, బక్క పిచ్చయ్య,మైనం శ్రీనివాస్ మాజీ జెడ్పిటిసి, తుమ్మల లింగస్వామి, పాలకూరి యాదయ్య, జాన్ శాస్త్రి, మాజీ కౌన్సిలర్ మారగొని గణేష్ రావుల శ్రీనివాసరెడ్డి కొండూరు సత్యనారాయణ, గుండ్రెడ్డి యుగంధర్ రెడ్డి జమాల్ ఖాద్రి నల్గొండ మండల పార్టీ అధ్యక్షుడు దేప వెంకట్ రెడ్డి, వనపర్తి జ్యోతి, , కందుల లక్ష్మయ్య, తవిటి కృష్ణ బడుపుల శంకర్, వనపర్తి నాగేశ్వరరావు, పొగాకు గట్టయ్య, సుంకి రెడ్డి వెంకట్ రెడ్డి, ఊట్కూరు సందీప్ రెడ్డి, మణిపాల్ రెడ్డి, గుండెబోయిన జంగయ్య, కోట్ల జయపాల్ రెడ్డి, జాన్ రెడ్డి, పంతంగి శ్రీనాథ్, మేక అరవింద రెడ్డి, కన్నెబోయిన నగేష్, దొడ్డి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ నర్సింహా పార్థివదేహానికి నివాళులు

**సంస్థాన్ నారాయణపురం,సెప్టెంబర్ 01, మన సాక్షి:**



సంస్థాన్ నారాయణపురం మండలం జనగాం గ్రామం భారత కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి కప్పల నరసింహా గౌడ్ అకస్మాత్తుగా గుండెపోటుతో మరణించారు. కప్పల నర్సింహా పార్థివ దేహానికి జనగాం కాంగ్రెస్ పార్టీ నాయకులు పూల మాలలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ సంతాపం తెలిపారు. పలువురు నాయకులు మాట్లాడుతూ కప్పల నర్సింహా మృతి చెందడంతో భారత కమ్యూనిస్టు పార్టీకి తీరని లోటని అన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనలో భాగంగా జనగాం గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు కప్పల నర్సింహా చురుకుగా పాల్గొన్నారని ఇందిరమ్మ కమిటీ సభ్యులుగా ఉంటూ పేద ప్రజలకు ఇందిరమ్మ ఇండ్లు వచ్చే విధంగా కృషి చేసి కీలక పాత్ర పోషించారనీ అన్నారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆశిస్తూ ఆ భగవంతున్ని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నమన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు గడ్డం రవి, మాజీ సర్పంచ్ గడ్డం శంకరయ్య,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మహ్మద్ కాలేక్,మాజీ ఎంపీటీసీ సభ్యులు బెల్లంకొండ శంకరయ్య,మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు గడ్డం యాదగిరి, మాజీ వార్డు సభ్యులు మంచాల ఏసు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొల్లెపల్లి భిక్షం, యువజన కాంగ్రెస్ మండల నాయకులు నాతి లక్ష్మణ్ గౌడ్ మంచాల దశరథ, బైకని యాదయ్య, తొలుపునూరి యాదగిరి, గొందిగల్ల యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి గణపతికి ప్రత్యేక పూజలు



**పెన్ పహాడ్,సెప్టెంబర్ 01,మన సాక్షి:**

పెన్ పహాడ్ మండలంలో వివిధ గ్రామాలలో గణేష్ ని నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. మండల పరిధిలోని ధూపహాడ్ గ్రామములో సోమవారం పెన్ పహాడ్ ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి చెరుకుపల్లి నాగేశ్వరరావు ధర్మపత్ని ధనలక్ష్మి ప్రత్యేక పూజలు నిర్వహించినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని పత్రిక మిత్రులందరికీ , మండలంలోని వివిధ గ్రామాల ప్రజలకు ఆ వినాయకుని ఆశీర్వాదాలు కలిగి అష్టైశ్వర్యాలు ధన ధాన్యము కలిగి సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమములో వేద పండితులు అంకిత్ పాండే, చెరుకుపల్లి సావిత్రమ్మ, మారం జ్యోతి, అశోక్ నగర్ యూత్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం

**కేతేపల్లి,సెప్టెంబర్ 01,మన సాక్షి:**



కేతేపల్లి మండల కేంద్రంలో బిజెపి ఆధ్వర్యంలో నరేంద్ర మోడీ మాతృమూర్తి పైన అనుచిత వ్యాఖ్యలు చేసిన రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను కాల్చారు. బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు పిట్టల వెంకట్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ స్త్రీలకు గౌరవం ఇవ్వని పార్టీ కాంగ్రెస్ పార్టీ అని స్త్రీలను అవమానించే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని ఆ పార్టీ నాయకులకు రాజ్యాంగ విలువలు తెలవదని అలాంటి పార్టీని ప్రజలు బొంద పెడతారని ఘాటుగా వ్యాఖ్యానించారు. ఇలాంటి వ్యాఖ్యలు మరొకసారి చేస్తే రాహుల్ గాంధీని దేశం నుంచి ప్రజలు తరిమి కొడతారని విమర్శించారు. కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకురాలు అయిత గోని అనిత, సీనియర్ నాయకు లు గడ్డం వేణుగోపాల్ రెడ్డి, తాడోజి నరసింహ చారి, మండల ఉపాధ్యక్షులు వీరబోయిన పాలనాగయ్య , సమ్మెట విజయలక్ష్మి , మండల కోశాధికారి తోవిటి అఖిల్, బూత్ కార్యదర్శి పోకల రమేష్, బిజెపి కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## వినాయక నిమజ్జన ప్రాంతాన్ని పరిశీలించిన అధికారులు

**సూర్యాపేట,సెప్టెంబర్ 01,మన సాక్షి:**



ఈనెల 5 వతారీకు శుక్రవారం రోజున పట్టణంలో నిమజ్జనం జరుగు సద్దుల చెరువు ప్రాంతాన్ని సూర్యాపేట ఆర్డీఓ వేణుమాధవ్ రావు,డీఎస్పీ ప్రసన్న కుమార్, మున్సిపల్ కమీషనర్ సిఏచ్. హన్మంత రెడ్డి,యం.ఆర్.ఓ. కృష్ణయ్య తమ సిబ్బందితో కలసి సందర్శించి నిమజ్జనం కొరకు ఏర్పాటు చేయు క్రేన్ పెట్టె ప్రాంతాలను,భారీ కేడింగ్ ,లైటింగ్ ఏర్పాటు ప్రాంతాలను సందర్శించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ఈనెల 5 వ తారీకున ఉత్సవ కమిటీ ల వారు నిమ్మజ్జనము చేయాలిని అన్నారు .. ఈ కార్యక్రమంలో సూర్యాపేట టౌన్ సిఐ వెంకటయ్య,రూరల్ సిఐ రాజశేఖర్ రూరల్ ఎస్ ఐ బాలు నాయక్ ,మున్సిపల్ డి.ఇ సత్యారావు, టిపిఒ సోమయ్య ,ఏ ఇ తిరుమలయ్య ,ఆర్. ఐ.శ్రీధర్, మున్సిపల్ సిబ్బందిఎస్.ఎస్.ఆర్. ప్రసాద్ ,యాదగిరి, సమ్మి ,రంజిత్ , వేణు పాల్గొన్నారు

## నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి



**శాలిగౌరారం,సెప్టెంబర్ 01,మన సాక్షి:**

నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని, మండలంలోని పలు గ్రామాలకు సంబంధించిన లింకు రోడ్లకు ప్రభుత్వం నిధులు కేటాయించాలని కోరుతూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి తహసీల్దార్ జమీరుద్దీన్ కు వినతి పత్రం సమర్పించారు. 57 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరికి వృద్ధాప్య పెన్షన్ ఇవ్వాలని, రైతాంగానికి యూరియా కొరత లేకుండా చూడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి చలకాని మల్లయ్య, మండల నాయకులు మక్క బుచ్చి రాములు,సిరుపంగి ఆంజనేయులు, కారింగుల వెంకన్న, ఎర్ర రమేష్,దాసరి దేవచిత్తం, యల్ల%శీ%ల వెంకటయ్య, వాడపల్లి శంకర్, బల్లెం వెంకటయ్య, కల్లూరి లింగయ్య, డెంకెల లింగయ్య, అన్నెబోయిన కిరణ్, బట్టసైదులు, లింగప్రసాద్, బల్లెం లక్ష్మయ్య, చలకాని కుమార్, పెరుమాండ్ల శీను, గూడెం పాపులు,ఓగోటి యాదయ్య లు పాల్గొన్నారు.

## గోల్డ్ ఫేస్ కాలనీ వినాయకునికి ప్రత్యేక పూజలు

**అర్వపల్లి,సెప్టెంబర్ 01,మన సాక్షి:**



వినాయక చవితి నవరాత్రుల సందర్భంగా మండల పరిధిలోని వివిధ గ్రామాలలో ఏర్పాటుచేసిన గణేష్ ని విగ్రహాలకు భక్తులుప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. మండల కేంద్రంలోని తుంగతుర్తి రోడ్డు గోల్డ్ ఫేస్ కాలనీలోని వినాయకునికి సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అన్నదానం చేశారు. స్థానిక సెంట్రింగ్ యజమాని జిల్లా ప్రవీణ్ భవాని లా సహకారంతో అన్నా ప్రసాద దానం చేసి నట్లు తెలిపారు. కమిటీ ఆధ్వర్యంలో వారిని సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ చైర్మన్ కుంభం సతీష్ ముదిరాజ్, మధుసూదన్ మరియు కమిటీ సభ్యులు కోటి ప్రసాద్, నరేష్ యాదవ్, కో మారి మహేష్, భైర బోయిన నరేష్, బింగి శ్రీకాంత్, సాయి, బండి మహేష్, దాసరి చింటూ, పాల్గొన్నారు.

## అన్నిదానాల కన్నా అన్నదానం మిన్న

**సూర్యాపేట,సెప్టెంబర్ 01,మన సాక్షి:**



అన్నిదానాల కన్నా అన్నదానం మిన్న అని అన్నం పరబ్రహ్మ స్వరూపమని 30వ వార్డు మాజీ కౌన్సిలర్, మాజీ బిజెపి ఫోర్ లీడర్ పల్స మహాలక్ష్మి, బిజెపి జిల్లా అధికార ప్రతినిధి పల్స మల్సూర్ గౌడ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని 30 వ వార్డులోని సూర్యాపేట పబ్లిక్ స్కూల్ సమీపంలో గజదంత యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమానికి వారు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలను అత్యంత భక్తి శ్రద్ధలతో కులాలకు మతాలకు అతీతంగా జరుపుకోవడం అభినందనీయమన్నారు. విఘ్నేశ్వరుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో గజదంత యూత్ గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు పిశిక రాహుల్, అన్నదానం ప్రసాద వితరణ దాతలు కీర్తి మహేష్, కీర్తి అరుణ రాజు,పిశిక సత్యనారాయణ మంజుల, ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## శివాలయంలో నిత్య పూజలు చేయాలని వినతి

**శాలిగౌరారం,సెప్టెంబర్ 01,మన సాక్షి:**



శాలిగౌరారంలోని శివాలయంలో నిత్య పూజలు చేయాలని శివాలయ కమిటీ మాజీ చైర్మెన్ గుండా దుర్గయ్య జిల్లా దేవాదాయ, ధర్మాదాయా శాఖ అధికారికి వినతి పత్రం సమర్పించారు. శాలిగౌరారం శివాలయానికి 12 ఎకరాల భూమి ఉందని, భూమి వచ్చిన ఆదాయం ను ఆలయ ధర్మ కర్తలు తీసుకొని నిత్య పూజలతో పాటు ప్రతీ సోమవారం ప్రత్యేక పూజలు చేయడం లేదని పేర్కొన్నారు. ఆలయంను పట్టించుకోకుండా ధర్మకర్తలు నిర్లక్ష్యం వహిస్తున్నారని, గుడి దీనావస్థలో ఉందన్నారు. తాను 2003 సంవత్సరంలో ఈ ఆలయానికి దేవాలయ చైర్మెన్ గా ఉండి గుడి అభివృద్ధికి తోడ్పడి 14 మంది తో శివ మాల వేయించడం ప్రారంభిచానని దుర్గయ్య తెలిపారు. అప్పటి నుంచి నేటి వరకు గుడి అభివృద్ధి కీ కృషి చేస్తున్నానని ప్రతీ సంవత్సరం శివరాత్రి సమయం లో 50 మంది వరకు గ్రామస్థులు శివ మాల ధరించి పూజలు చేస్తున్నారని తెలిపారు. వెంటనే అధికారులు స్పందించి ఆలయ భూములను స్వాధీనం చేసుకొని ఆలయంలో నిత్య పూజలు చేయించాలని కోరారు. అయన వెంట గుండా కోటీశ్వరయ్య తదితరులు ఉన్నారు.

## కాళేశ్వరం పై తప్పుడు ప్రచారానికి వ్యతిరేకంగా బిఆర్ఎస్ నిరసన

**సూర్యాపేట,సెప్టెంబర్ 01,మన సాక్షి:**



అసెంబ్లీలో కాళేశ్వరంపై చేసిన తప్పుడు ప్రచారానికి నిరసనగా బిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీమంత్రి సూర్యాపేట శాసనసభ్యులు గుంతకండ్ల జగదీష్ రెడ్డి పిలుపు మేరకు సూర్యాపేట జిల్లా కేంద్రంలో బిఆర్ఎస్ శ్రేణులు భారీ బైక్ ర్యాలీ నిర్వహించి అంజనపురి కాలనీ చౌరస్తాలో 65వ నెంబర్ జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు..ఈ సందర్భంగా బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, మాజీ మంత్రి వ్యక్తిగత కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వై వెంకటేశ్వర్లులు మాట్లాడుతూ కాళేశ్వరం నడిపిస్తే కేసీఆర్ కు పేరు వస్తుందని అసెంబ్లీలో 100 అబద్ధాలు ఆడుతూ కాళేశ్వరంపై దుష్ప్రచారం చేస్తునానరని అన్నారు.రాష్ట్రంలో రైతులు యూరియా సాగునీరు లేక ఇబ్బందులు పడుతుంటే ముఖ్యమంత్రి విలాసాల పర్యటనలు అక్కరలేని కార్యక్రమాలు చేస్తున్నాడని విమర్శించారు.రైతులు కష్టాల్లో ఉంటే కనీసం ముఖ్యమంత్రి పట్టించుకోకుండా 2036లో నిర్వహించే ఒలంపిక్స్ కు రివ్యూ నిర్వహిస్తున్నాడని,రోమ్ నగరం మునిగిపోతుంటే అక్కడి రాజు ఫిడెల్ వాయించినట్లుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవర్తన ఉందన్నారు.ఓ పక్క వరదల్లో ప్రజలు కొట్టుకుపోతుంటే ఇక్కడ ఉండాల్సిన హెలికాప్టర్లను బీహార్ కాంగ్రెస్ ఎన్నికల ప్రచారంలో తిప్పుతున్నారని ఆరోపించారు. ప్రజలకు ఇస్తానన్న హామీలు అమలు చేసి అన్ని రకాల సౌకర్యాలను కల్పించాల్సిన బాధ్యత తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం పై ఉందన్నారు.కాంగ్రెస్ మోసాలను ప్రజలకు చెప్పాల్సిన బాధ్యత ప్రతి బిఆర్ఎస్ కార్యకర్తపై ఉందని, వచ్చేస్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలను చైతన్యవంతులను చేసి కాంగ్రెస్ ను బొందపెట్టే సమయం ఆసన్నమైందని అన్నారు.

## కుమ్మర సంఘం గ్రామ అధ్యక్షునిగా రాజయ్య



**తుర్కపల్లి,సెప్టెంబర్ 01,మన సాక్షి:**

తుర్కపల్లి మండలం పల్లెపహాడ్ గ్రామ కుమ్మర సంఘం నూతన కమిటీని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా జాగిల్లపురం రాజయ్య, యూత్ అధ్యక్షునిగా జాగిళ్ళపురం బాల కృష్ణ లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు దేవరుప్పల ఐలయ్య ,ప్రధాన కార్యదర్శి నాగాయపల్లి శివరాములు, కోశాధికారి జాగిల్లపురం సత్యనారాయణ, ఆలేరు కన్వీనర్లు జివిలికపల్లి ఆంజనేయులు, దేవరుప్పల మల్లేష్, ప్రచార కార్యదర్శి కొండల్, గ్రామస్తులు ఇంద్రపాలకృష్ణ, జాగిలాపురం సత్తయ్య ,శ్రీనివాస్, రాములు ,మహేష్ ,భాస్కర్ ,వినయ్ పాల్గొన్నారు..

## పరిసరాల పరిశుభ్రత మన అందరి బాధ్యత

**అర్వపల్లి,సెప్టెంబర్ 01,మన సాక్షి:**



వర్షాకాలం సీజన్ లో వ్యాధులు ప్రబలకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునే బాధ్యత అందరిపై ఉందని తెలంగాణ జిల్లా టీం లీడర్ పల్లెల లక్ష్మణ్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని జాజిరెడ్డిగూడెంలో ఏర్పాటు చేసిన కళాజాతలో తమ పాటల ద్వారా మాటల ద్వారా ప్రజలను చైతన్య పరిచినట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి ఆదేశాల మేరకు మండలంలోని అన్ని గ్రామాలలో కళాజాతను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పరిసరాల పరిశుభ్రత తో పాటు సీజనల్ వ్యాధులు, డ్రగ్స్ వాడకం, గంజాయి లాంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి శ్రీకాంత్, పల్లెల రాము, గంట బిక్షపతి, గడ్డం ఉదయ్, మాగి శంకర్, పాక ఉపేందర్, కుందమల్ల నాగలక్ష్మి, గజ్జి మంజుల, సిరపంగి రాధ, మల్లమ్మ పాల్గొన్నారు.

# మహిళా భద్రతకు,గౌరవానికి పోలీస్ శాఖ కృషి

## జిల్లా ఎస్పీ కే.నరసింహ

సూర్యాపేట,సెప్టెంబర్ 01,మన సాక్షి:




మహిళా ఉద్యోగులకు, గృహిణులకు, బాలికలకు చట్టపరమైన రక్షణ, న్యాయ సహాయం అందించడంలో పోలీస్ శాఖ ఎల్లప్పుడు అండగా ఉంటుందని పని ప్రదేశంలో లేదా గృహంలో, సమాజంలో ఏరకంగానైనా మహిళలకు జరగుతున్న వేధింపులపై ధైర్యంగా పిర్యాదు చేయాలని జిల్లా ఎస్పీ కె నరసింహ అన్నారు.పని ప్రదేశంలో ఆత్యాచార, వేదింపులు నిరోధక చట్టం – 2013" (ప్రివెన్షన్ ఆఫ్ సెక్సువల్ హరాస్మెంట్) కు సంభందించి జిల్లా పోలీసు కార్యాలయంలో మహిళా పోలీసు అధికారులకు, మహిళా రక్షణ విభాగం సిబ్బందికి, మహిళా శిశు సంక్షేమం వారికి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పి నరసింహ మాట్లాడుతూ సమాజంలో మహిళలు ఎదుర్కొంటున్న వేదింపులు, సమస్యలపై పోలీసు మహిళా సిబ్బంది స్పందించి సహాయ సహకారాలు అందించాలని అన్నారు. వేధింపులపై ధైర్యంగా పిర్యాదు చేసి వాటి నిర్మూలనకు పాటుపడాలని కోరారు.. మహిళా పోలీస్ యూనిఫాం ధరించి రోడ్డు పై కనిపిస్తే ఆకతాయిల మదిలో అలజడి ఏర్పడుతుందని,భయం కలుగుతుంది అని అన్నారు. మహిళా సాధికారిత, మహిళా శక్తి, చట్టాల అమలులో మహిళల పాత్ర, పని ప్రదేశం లో వేధింపులను నిరోధించడంలో బాగా పని చేయాలని సూచించారు. మహిళా ఉద్యోగులు పని ప్రదేశంలో వివిధ రకాల వేధింపులకు గురవుతున్నట్లు అనేక సందర్భాల్లో మీడియాలో ప్రచారం కావడం,కేసులు నమోదు అవుతున్నాయని వీటిని నిర్మూలించడంలో మహిళలు శక్తివంతంగా ఉండాలని ధైర్యంగా ఫిర్యాదు చేసి వేధింపులను అరికట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా సంక్షేమ అధికారి దయానందరాణి, బెటి బచావో బిటి పడావో నిర్వహుకురాలు చైతన్య, పోలీసు కార్యాలయం ఏ ఓ మంజు భార్గవి, జిల్లా మహిళా బరోసా సెంటర్ ఎస్ ఐ మౌనిక, జిల్లా షీ టీమ్స్ ఎస్ ఐ నీలిమ, బరోసా సెంటర్ లీగల్ అడ్వైజరీ జ్యోతి, కరుణశ్రీ, మహిళా ఏ ఎస్ ఐ సైదాబి, జ్యోతి, అరుణ, కవిత, పోలీస్ స్టేషన్ రిషప్షన్ సెంటర్స్ మహిళా సిబ్బంది, షీ టీమ్స్, బరోసా సెంటర్ సిబ్బంది ఉన్నారు.

## సేబిఐ ఇన్సూరెన్స్ చెక్ అందించిన జిల్లా ఎస్పీ

సూర్యాపేట,సెప్టెంబర్ 01,మన సాక్షి:




కోదాడ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ నందు పని చేస్తూ రోడ్డు ప్రమాదంలో అకాలంగ మరణించిన కానిస్టేబుల్ రాంబాబు కుటుంభానికి 10 లక్షల రూపాయల సాలరీ ప్యాకేజ్ ఇన్స్యూరెన్స్ చెక్ ను తన కార్యాలయం నందు జిల్లా ఎస్పీ కే.నరసింహ అందజేశారు.. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారు పోలీసు లకు ప్రత్యేక సాలరీ ప్యాకేజీ ఇవ్వడం జరిగినదని,పోలీసు సిబ్బంది మరణించిన క్రమంలో ఈ పోలీస్ సాలరీ ప్యాకేజ్ అకౌంట్ ద్వారా 10 లక్షల రూపాయల ఇన్స్యూరెన్స్ అందిస్తుందన్నారు.. ఈ స్కీం ద్వారా రామాబాబు కుటుంబ సభ్యులకు రూ.10 లక్షల చెక్కు అందజేయడం జరిగినది అని,ఈ స్కీం పోలీసు కుటుంబాలకు ఎంతగానో ఆర్థిక బాసటగా నిలుస్తుందని అన్నారు. సిబ్బంది అందరూ ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు పాటించాలని, ప్రమాదాలకు దూరంగా ఉండాలని ప్రయాణ సమయంలో జాగ్రత్తలు పాటించాలని విజ్ఞప్తి చేశారు. ఈ స్కీం ను రూపొందించిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారికి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏ ఓ మంజు భార్గవి, పోలీసు సంఘం అధ్యక్షులు రామచందర్ గౌడ్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సూర్యాపేట రీజినల్ మేనేజర్ అనిల్ కుమార్, సిబ్బంది ఉన్నారు.

## పంచాయతీ కార్యదర్శుల మండల అధ్యక్షుడిగా సాయి కుమార్



తుర్కపల్లి, సెప్టెంబర్ 01, మన సాక్షి:

తుర్కపల్లి మండల కేంద్రంలో సోమవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు మండల పంచాయతీ అధికారి ఆధ్వర్యంలో . కార్యదర్శుల నూతన కమిటీ ఎన్నుకున్నారు అధ్యక్షునిగా మారగోని సాయి కుమార్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా మహమ్మద్ అల్తాఫ్, ఉపాధ్యక్షురాలు పరిష శైలజ, కిష్టపాటి సందీప్ రెడ్డి, కోశాధికారిగా కొండయ్య ,గౌరవ అధ్యక్షులుగా బొల్లారం నరసింహ, సంయుక్త కార్యదర్శి ముకర్ల వెంకటేష్ ,అజ్మీర సురేష్, సలహాదారులుగా కొమ్మిరి శెట్టి బాలరాజు, కూరెల్ల నాగరాజు లను ఎన్నుకున్నారు. అనంతరం నూతన యూనియన్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లెంకల గీతారెడ్డి, ఎంపీ ఓ దంతూరి వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు..

## రాజారాం తాండలో గంగమ్మ ఒడికి గణపయ్య



కంగ్టి, సెప్టెంబర్ 01,మన సాక్షి:

సంగారెడ్డి జిల్లా కంగ్టి మండల రాజారామ్ తాండ లో శ్రీ సేవ గణేష్ మండలి తరపున వేలం పాటను నిర్వహించారు. తాండ వాసులు వేలం పాటలో పాల్గొని ప్రసాదం లడ్డును జాదవ్ రమేష్ రూ.22,100 అదేవిదంగా చవాన్ కిషన్, రాథోడ్ లక్ష్మన్, బర్దల్ జైషింగ్, రాథోడ్ పర్సురామ్ లు ఒక్కరు,ఒక్కొక ప్రసాదన్ని కైవసం చేసుకున్నారు.ఇందులో గ్రామ ఆలయ పూజారి శ్యామ్ రావ్ మహారాజ్, అలాగే గ్రామ పెద్దలు మాజీ సర్పంచ్ ఖీరు నాయక్, మాజీ ఎంపీటీసీ గంగారాం, గోత్రి సదాశింగ్, జైరాం లు అలాగే తాండ శ్రీసేవ గణేష్ యూత్ మండలి తరపున ప్రసాదాన్ని అందించారు, తాండ లో వినాయక మండపం వద్ద అన్నదానం ఏర్పాటు చేసి అందరికి పంచి పెట్టారు, సోమవారం నాడు గిరిజన మహిళలు తమ వేసాధారణతో అట పాటలు ఆడుతు గణపయ్యను గంగమ్మ ఒడికి చేర్చారు.

## ఘనంగా రుద్రాభిషేకం అన్న ప్రసాద వితరణ



నల్లగొండ,సెప్టెంబర్ 01, మన సాక్షి:

గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా స్థానిక రామగిరి కనకదుర్గ వీధి లో నెలకొల్పిన వినాయక పండగ ముందు సోమవారం ఉమా సమేత పార్థివ లింగానికి వృద్ధురాభిషేకం భక్తిశ్రద్ధలతో వేదమంత్రాల నడుమ నిర్వహించారు. 49 సంవత్సరాల క్రితం నల్లగొండలోనే మొట్టమొదటి సారిగా నెలకొల్పిన కనకదుర్గ వీధి వినాయకుడు ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నేటికి కొనసాగుతూ భక్తుల విశ్వాసాన్ని పొందారు. పట్టణంలోనే ప్రసిద్ధిగాంచిన కనకదుర్గ వీధి వినాయకుడు భక్తులకు కొంగు బంగారమై నిలిచారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ కన్వీనర్ సకినాల వెంకన్న,అశోక్ గురుస్వామి, కాకవరం రాజు,నాగరాజు రవి , రమేష్. నాయిని ప్రసాద్ .మాజీ కౌన్సిలర్ యామ కవితా దయాకర్. కుమారస్వామి . వెంకన్న.కోల నరసింహ కాలనీవాసులు మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గణపయ్య నిమర్జనం

రామసముద్రం,సెప్టెంబర్ 01,మన సాక్షి



అన్నమయ్య జిల్లా మండలంలోని కాప్పల్లె గ్రామపంచాయతీ గజ్జలవారి పల్లెలో కనులపండవుగా వినాయక నిమర్జనం జరిగింది. సోమవారం మధ్యాహ్నం నుంచి ప్రారంభమైన గణేష్ నిమిజ్జన యాత్ర సాయంత్రం వరకు సాగింది. మేళతాళాల నడుమ పురవీదుల్లో ఊరేగింపు నిర్వహించారు. మహిళలు స్వామివారికి మంగళ హారతులు పట్టి కొబ్బరికాయలు కొట్టి మొక్కలు చెల్లించుకున్నారు. అనంతరం యువతి యువకులు రంగులు చల్లుకుని కొలా హాలంగా జరుపుకున్నారు .కోవా కృష్ణమూర్తి ప్రసాదాలు అందజేశారు. గజ్జలవారిపల్లె గ్రామ పెద్దలు, గ్రామస్తులు ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు.నిమిజ్జనం వేడుకల్లో పాల్గొన్నా కోవాకృష్ణమూర్తి, విశ్వనాథ్ రెడ్డి, ప్రకాష్ రెడ్డి, మనోహరాచారి, పవన్, శంకర, తదితరులు పాల్గొన్నారు. నిమర్జనంలో ఎలాంటి సంఘటనలు జరగకుండా ఎస్సై డి. రమేష్ బాబు పోలీస్ సిబ్బంది బందోబస్తు నిర్వహించారు. సాయంత్రం చెరువులో స్వామి వారిని నిమర్జనం చేశారు.

## స్కూల్ బ్యాగుల పంపిణీ అభినందనీయం

సూర్యాపేట,సెప్టెంబర్ 01,మన సాక్షి:



సూర్యాపేట మాజీ మున్సిపల్ చైర్పర్సన్ గండూరి ప్రవళికా ప్రకాష్ కుమారుడు గండూరి ప్రీతమ్ జోన జ్ఞాపకార్థంగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు స్కూల్ బ్యాగులు పంపిణీ చేయడం అభినందనీయమని బీఆర్ఎస్ నాయకులు, మాజీ మంత్రి జగదీష్ రెడ్డి వ్యక్తిగత కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి అన్నారు. ప్రీతం జోన 5వ వర్ధంతి సందర్భంగా సోమవారం పట్టణంలోని ప్రభుత్వ జీజేఎం స్కూల్ లో బీఆర్ఎస్ నాయకులు చక్రహరి నాగరాజు, మోత్కూరి సందీప్ ఆధ్వర్యంలో విద్యార్థులకు స్కూల్ బ్యాగులు పంపిణీ చేసి మాట్లాడారు. కుమారుడి జ్ఞాపకార్థంగా గత ఐదేళ్ళుగా సమాజ సేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్న గండూరి ప్రవళికాప్రకాష్ దంపతులను అభినందించారు. దాతల సేవలను సద్వినియోగం చేసుకొని విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలు అదిరోహించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇ.వి. నర్సింహ్మ మూర్తి, పోతురాజు నర్సయ్య, వెంకటరమణారెడ్డి, నాయకులు ఎల్గూరి రామ్మూర్తి, రాచకొండ కృష్ణ, ఉపేందర్. రాజేష్, కార్తీక్, షాబుద్దీన్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ కాళేశ్వరం పైన కుట్ర

కొండమల్లేపల్లి, సెప్టెంబర్ 01,మన సాక్షి:



తెలంగాణ వరప్రదాయిని కాళేశ్వరం ప్రాజెక్టును శాశ్వతంగా మూసేసి నదీ జలాలను ఆంధ్రకు తరలించేందుకు రేవంత్ కుట్ర సీబీఐకి కాళేశ్వరం అప్పజెప్పడం అంటే పూర్తిగా ప్రాజెక్టును మూసేయడమే నిన్నటిదాకా సీబీఐ పైన వ్యతిరేకంగా మాట్లాడిన రేవంత్ రెడ్డి ఒక్కరోజులోనే మాట ఎందుకు మార్చాడు దీని వెనుక ఉన్న శక్తులు వాటి ఉద్దేశాలు ఏమిటో ప్రజలకు తెలియజెప్పాలి.బీజేపీ–కాంగ్రెస్ కలిసి చేస్తున్న ఈ కుట్రలను ఎదుర్కోవాలి ఇది కేసీఆర్ పైన చేస్తున్న కుట్ర మాత్రమే కాదు.. తెలంగాణ నదీ జలాలను పక్క రాష్ట్రాలకు తరలించి, కాళేశ్వరాన్ని ఎండబెట్టే ప్రయత్నంలో భాగంగానే జరుగుతున్నది ఇది కచ్చితంగా కాంగ్రెస్ బీజేపీ ఆడుతున్న నాటకం, వాళ్ళు చేస్తున్న కుట్రనే కాంగ్రెస్ పార్టీ సీబీఐకి ఇచ్చినా ఏ ఏజెన్సీకి ఇచ్చినా భయపడేది లేదు.కేంద్రంతో కలిసి కాంగ్రెస్ చేస్తున్న కుట్రలను ఎదుర్కొంటాం ఓటుకు నోటు దొంగ రేవంత్ రెడ్డి చంద్రబాబు, బీజేపీ డైరెక్షన్లో కేసీఆర్ పై కుట్ర చేస్తున్నారు. కాళేశ్వరంపై ఎలాంటి అవినీతి జరగలేదు.కేసీఆర్ పై విచారణ అంటేనే తెలంగాణ రైతాంగాన్ని అవమానించినట్లే. బడేభాయ్. చోటే భాయ్ లు కలిసి కేసీఆర్ ను తట్టుకోలేక కుట్రలు పన్నుతున్నారు. తెలంగాణ కోసం చావు నోట్లో తలపెట్టి పోరాడిన కేసిఆర్ పై కుట్రలు చేస్తే ఊరుకునేది లేదు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నేతలు, ఉద్యమకారులు యువజన విభాగం నాయకులు, విద్యార్థి విభాగం నాయకులు, తదితరులు ఉన్నారు.

## పిల్లలను కిడ్నాప్ చేస్తున్న ముఠా అరెస్ట్

శేరిలింగంపల్లి 01 సెప్టెంబర్ మన సాక్షి




చిన్న పిల్లలను కిడ్నాప్ చేసి విక్రయిస్తున్న ముఠాను చందానగర్ పోలీసులు అరెస్ట్ చేశారు. రైల్వే స్టేషన్ల వద్ద రెక్కీ నిర్వహించి పిల్లలను ముఠా కిడ్నాప్ చేస్తున్నట్లు గుర్తించారు. ఈనెల 25న లింగంపల్లి రైల్వే స్టేషన్ వద్ద రమేష్(1) అనే బాలుడు మిస్సింగ్ కేసుతో విషయం వెలుగులోకి వచ్చింది. సిసిటివి కెమెరాల ఆధారంగా నిందితుడిని చందానగర్ పోలీసులు గుర్తించారు.నిందితున్ని విచారించగా తనతో పాటు మరో ముగ్గురు ఉన్నట్టు నిందితుడు తెలిపాడు. నలుగురు నిందితులు ఒక ముఠాగా ఏర్పడి పిల్లలను కిడ్నాప్ చేస్తున్నట్లుగా నిర్ధారణ జరిగింది. ఐదేళ్లుగా పిల్లలను కిడ్నాప్ చేస్తున్నట్లు పోలీసు దర్యాప్తులో వెల్లడైంది. ముఠాను అదుపులోకి తీసుకొని నలుగురు చిన్నారులను పోలీసులు కాపాడారు.

## ఘనంగా ఎల్ఐసి 69వ వార్షికోత్సవ దినోత్సవ వేడుకలు

సూర్యాపేట,సెప్టెంబర్ 01,మన సాక్షి:



లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా 1956వ సంవత్సరంలో ప్రారంభమై దేశంలో భీమా సంస్థలలో ఏడు వేల కోట్ల డివిడెండ్ల క్లెయిమ్ సెటిల్మెంట్లలో ప్రథమ స్థానంలో ఉందని సూర్యాపేట ఎల్ఐసి సీనియర్ బ్రాంచ్ మేనేజర్ శ్రీరామ్ హనుమంతరావు అన్నారు. జిల్లా కేంద్రంలో ఎల్ఐసి కార్యాలయంలో సోమవారం 69వ వార్షికోత్సవ దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని జ్యోతి ప్రజ్వల అనంతరం వేడుకలను ఘనంగా నిర్వహించారు. వార్షికోత్సవ వేడుకలు సోమవారం నుంచి ఈ నెల ఏడో తారీఖు వరకు దేశవ్యాప్తంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎల్ఐసి ప్రారంభంలో ఐదువేల కోట్లతో ప్రారంభమైందని దేశంలో లక్షలాదిమంది ఏజెంట్లతో అతి పెద్ద భీమా సంస్థగా పాలసీదారులకు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. కార్యక్రమంలో అసిస్టెంట్ బ్రాంచ్ మేనేజర్ వినోద్,అడ్మినిస్ట్రేటివ్ అధికారి రవీందర్, సీనియర్ బిజినెస్ అసోసియేటెడ్ అధికారి ఎంబివి రావు, ప్రభాకర్, మోహన్ సింగ్, ఏజెంట్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాల పంపిణీ

అర్వపల్లి,సెప్టెంబర్ 01,మన సాక్షి:



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ, నూతన రేషన్ కార్డుల మంజూరి కార్యక్రమాన్ని మంగళవారం అర్వపల్లి మండల కేంద్రంలో ప్రారంభిస్తున్నట్లు మండల తాసిల్దార్ భాష పాక శ్రీకాంత్ అన్నారు. సోమవారం రెవెన్యూ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు మంజూరు చేసినట్లు తెలిపారు. అదేవిధంగా అన్ని గ్రామ పంచాయతీల పరిధిలోని గ్రామాలలో అర్హులైన ఇండ్లు లేని వారికి ఇందిరమ్మ ఇండ్ల మంజూరి పత్రాలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తుంగతుర్తి శాసనసభ్యులు మందుల శామ్యూల్ హాజరవుతారని అన్నారు. ఈ కార్యక్రమాన్ని స్థానిక పర్సాయ పెల్లి స్టేజ్ వద్ద ఉన్న ఆర్ఎస్ ఫంక్షన్ హాల్ లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఎంపీడీవో తిరునగర్ గోపి, రెవెన్యూ అధికారులు రామరాజు జలంధర్ రావు, లక్ష్మీ ప్రసన్న, పాటి వెంకటరెడ్డి, సరిత, మల్లీశ్వరి, రాములమ్మ,రమేష్, పాల్గొన్నారు.

## నాలుగు పాఠశాలలో ఫ్రీ ప్రైమరీ తరగతులు

### ఎంఈవో రహీమొద్దీన్

కంగ్టి, సెప్టెంబర్ 01, మన సాక్షి :



సంగారెడ్డి జిల్లా కంగ్టి మండలంలో నాలుగు ప్రాథమిక పాఠశాలలో ఫ్రీ ప్రైమరీ తరగతులను నిర్వహించేందుకు తెలంగాణ ప్రభుత్వం అనుమతి ఇచ్చినట్లు మండల విద్యాధికారి రహీమొద్దీన్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గాంధీనగర్, సాధు తాండ ,చాప్టా (బీ) ,దెగుల్ వాడి గ్రామాల్లో పాఠశాలల్లో ఫ్రీ ప్రైమరీకి ప్రాథమిక బోధకులు ఆయా రెండు పోస్టులు మంజూరయ్యాయన్నారు. బోధకులు పోస్టుకు ఇంటర్మీడియట్ లేదా బాల్య విద్య, ప్రాథమిక విద్య బోధనలో అర్హతలు ఉండాలి, ఆయా పోస్టుకు 7వ తరగతి అర్హత ఉండాలన్నారు.

నియామకాలు పూర్తిగా తాత్కాలికమే:

బోధకులకు రూ.8 వేలు, అయా కు రూ.6 వేలు ఈ వేతనం 10 నెలలు మాత్రమే చెల్లించబడుతుందని ఎంఈవో రహీమొద్దీన్ అన్నారు. అర్హులైన వారు ఈనెల 8వ తేదీల్లో మానవ వనరుల కేంద్రంలో దరఖాస్తు చేసుకోవాలన్నారు.

## ఘనంగా జీవిత బీమా వారోత్సవాలు

నల్గొండ,సెప్టెంబర్ 01, మన సాక్షి:




నల్లగొండ జిల్లా కేంద్రంలోని ఎల్ఐసి బ్రాంచ్ 1 కార్యాలయంలో సోమవారం 69వ భారతీయ జీవిత బీమా వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవాల్లో భాగంగా ఐడిబిఐ నల్లగొండ బ్రాంచ్ మేనేజర్ సత్యవల్లి బాబు, నల్లగొండ వన్ బ్రాంచ్ మేనేజర్ ఏ. వెంకటేశ్వర రెడ్డి లు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భముగా వారు మాట్లాడుతూ గత 69 సంవత్సరాలలో ఎల్ ఐ %ఎ% ఎంతో ప్రగతిని సాధించి పాలసీ దారులకు మెరుగైన సేవలందిస్తుందన్నారు. 69 ఏళ్ల కిందట అప్పటి భారత ప్రభుత్వం 1956 సెప్టెంబర్ 1న ఎల్ఐసిని జాతీయికరణ చేసినట్లు వివరించారు. ఎల్ఐసి పాలసీదారుల నమ్మకానికి మారుపేరుగా పనిచేస్తున్నందుకు గర్విస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ బ్రాంచ్ మేనేజర్ యం.శ్రీనునాయక్, ఎల్ఐసి బ్రాంచ్ అధికారులు పుల్లెంల శ్యాంసుందర్ కుమార్, శర్వాణి, కరుణ, విస్తరణ అధికారులు యం.శ్రీనివాసులు, పి.హర్షవర్ధన్, వి.వెంకటేశ్వర్లు, వి.గురుమూర్తి,యం.వి.రమణారెడ్డి, యు.వి.రమణారెడ్డి, డి.రామారావు, కే.సురేష్, జే.బాలరాజు, సి.హెచ్. విజయ్ కుమార్, ఐసీఈయు బ్రాంచ్ అధ్యక్ష, కార్యదర్శులు కొప్పు వెంకన్న, వేముల కృష్ణయ్య, ఏజెంట్లు యూనియన్ ఏఓఐ నాయకులు నలపరాజు సైదులు, దేవేందర్, దారం వెంకన్న, లియాఫీ నాయకులు పుల్లెంల శ్రీనివాస్ గౌడ్, ఈదులకంటి యాదయ్య, ఎల్ఐసి బ్రాంచ్ స్టాఫ్ సభ్యులు, ఏజెంట్లు పాల్గొన్నారు.

# రైతన్నల కు యూరియా కష్టాలు తీరేది ఎప్పుడు

**గుర్రంపోడు, సెప్టెంబర్ 01, మన సాక్షి :**



గుర్రంపోడు మండలంలో, రైతన్నలకు యూరియా కష్టాలు వెంటాడుతున్నాయి. గత వారం, పది రోజులుగా మోస్తరు నుండి భారీ వర్షాలు కురువడంతో యూరియా కోసం రైతులు ఎగబడుతున్నారు. యూరియా కోసం రైతులు నానా అగచాట్లు పడుతున్నారు. యూరియా బ్లాక్‌లో.. రైతన్న వీధుల్లో.. ప్రైవేట్ డీలర్లు యూరియాను విక్రయించకుండా బ్లాక్‌లో పెడుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. గంటల తరబడి బారులు తీరుతున్న రైతులు స్టాక్ ఉందని అధికారులు చెబుతున్నా%ౌ%రైతులకు తప్పని ఇబ్బందులు, వరినాట్లు వేస్తుండడంతోపాటు పత్తికి రెండో విడతగా యూరియా తప్పనిసరిగా వేయాల్సి ఉండడంతో యూరియా కోసం రైతులు నానా అగచాట్లు పడుతున్నారు. జిల్లా అంతట అందుబాటులో ఉందని సంబంధిత అధికారులు చెబుతున్నప్పటికీ%ౌ%వాస్తవానికి సరిపోను స్టాక్ లేకపోవడంతోనే రైతులు ఇబ్బందులు పడుతున్నారని రైతుల గోస చూస్తే తెలుస్తున్నది.

జిల్లాలో ఉన్న యూరియా అరకొర నిల్వలతో రైతులు వ్యవసాయ పనులు వదులుకొని అగ్రో రైతు సేవా కేంద్రాలు, పీఏసీఎస్‌ల వద్ద పడిగాపులు పడుతున్నారు. యూరియా కోసం రైతులు వ్యవసాయ పనులు వదులుకొని ఉదయం నుండి భారీ క్యూ లైన్లలో పడిగాపులు పడుతున్నారు. అన్ని పనులు వదులుకొని బారులు తీరుతున్న రైతుల్లో కొందరికి మాత్రమే యూరియా దొరుకుతుందని, మిగతా రైతులు గంటల తరబడి క్యూ లైన్లలో ఉన్నా ప్రయోజనం ఉండడం లేదని యూరియా విక్రయ కేంద్రాల నిర్వాహకులు చెబుతుండడం గమనార్హం. ప్రైవేట్ డీలర్ల వద్దనే అధిక మొత్తంలో యూరియా నిల్వలు ఉంటున్నట్లు రైతులు చెబుతున్నారు. యూరియా నిల్వలు ఉన్నప్పటికీ నో స్టాక్ అంటూ యూరియాను బ్లాక్ చేస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి.

ఉదయం నుంచే పడిగాపులు యూరియా కోసం అన్నదాతలు అనేక అవస్థలు పడుతున్నారు. గుర్రంపోడు మండల కేంద్రంలోని సోమవారం అగ్రో రైతు సేవ కేంద్రం కార్యాలయం వద్ద ఉదయం నుండే రైతులు పడిగాపులు కాస్తూ, క్యూలో నిల్చున్నారు. గత పదేళ్ల కాలంలో ఎన్నడూ కూడా యూరియా కోసం ఇంత కష్టం పడలేదని రైతులు వాపోతున్నారు. కార్యాలయం తెరిచిన తర్వాత ఒక్కో రైతుకు ఒక యూరియా బస్తా ఇవ్వడంతో అవి ఏ మాత్రం పంటకు సరిపోవడం లేదని చెబుతున్నారు. ప్రస్తుతం వర్షాలు కురవడంతో పంటలకు యూరియా వేసేందుకు రైతులు సిద్ధమవుతున్న సమయంలో యూరియా కొరత రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నది. ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులకు సరిపడా యూరియా సరఫరా చేయాలని అన్నదాతలు డిమాండ్ చేస్తున్నారు.

## రాజశేఖర్ రెడ్డి వర్ధంతిని విజయవంతం చేయాలి

**రామసముద్రం,సెప్టెంబర్ 01,మన సాక్షి:**

అన్నమయ్య జిల్లా దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి ని విజయవంతం చేయాలని వైఎస్ఆర్సిపి మండల పార్టీ అధ్యక్షులు కేశవరెడ్డి తెలిపారు. సోమవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మంగళవారం జరిగే మాజీ ముఖ్య మంత్రి స్వర్గీయ డాక్టర్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి కి ఎంపిపి,జడ్పీటీసీ,వైస్ ఎంపిపి, సర్పంచులు కార్యకర్తలు అభిమానులు వార్డు మెంబర్లు వివిధ హొదాలో ఉన్న నాయకులు ప్రజా ప్రతినిధులు ప్రతిఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

## ప్రభుత్వం సబ్సిడీ పై వ్యవసాయ పరికరాలు

**సూర్యాపేట రూరల్,సెప్టెంబర్ 01, మన సాక్షి:**

కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా 2025-26 సంవత్సరానికి గాను రైతులకు వ్యవసాయ పనిముట్లు 40 నుండి 50 శాతం రాయితీ పై అందిస్తున్నామని సూర్యాపేట మండల వ్యవసాయ అధికారి బి, కృష్ణ సందీప్ తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, మహిళ,చిన్న,సన్నకారు రైతులకు 50 శాతం సబ్సిడీ పై ఉంటుందని, ఇతర సామాజిక వర్గాల పెద్ద రైతులకు 40 శాతం రాయితీపై ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. అందుబాటులో ఉన్న పరికరాలు చేతితో/బ్యాటరీతో నడిచే మందు కొట్టే పంపులు, పవర్/ట్రైవాన్ స్ప్రేయర్లు, రోటవేటర్లు,సీడ్ ఫర్టిలైజర్ డ్రిల్ ,పవర్ విడర్, బ్రష్ కట్టర్, పవర్ టిల్లర్, మొక్కజొన్న పొట్టు తీసె యంత్రం ,గడ్డి కట్టలు కట్టే యంత్రం, ట్రాక్టర్ తో దున్నే పనిముట్లు ( నాగలి ,డిస్క్ హీరో ,దమ్ము చక్రాలు) పొలం గట్టు చెక్కే యంత్రాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. కావలసిన రైతులు సెప్టెంబరు ఆరో తారీకు వరకు దరఖాస్తు చేసుకోగలరని తెలిపారు.రైతు వేదికలలో వ్యవసాయ విస్తరణ అధికారులకు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు దరఖాస్తు ఫారం, ఆధార్ కార్డు జిరాక్స్ ,భూమి పట్టాదారు పాస్ బుక్ జిరాక్స్, ట్రాక్టర్ పనిముట్లు కోసం అయితే ట్రాక్టర్ ఆర్ సి జిరాక్స్ ఇవ్వాలన్నారు.

## లోకా దాలత్ లో 150 కేసులు రాజీ..!

**రామసముద్రం,సెప్టెంబర్ 01,మన సాక్షి:**



అన్నమయ్య జిల్లా పుంగనూరు కోర్టులో సోమవారం 150 కేసులు రాజీ అవ్వడం జరిగిందని ఎస్సై రమేష్ బాబు తెలిపారు.ఎస్సై మాట్లాడుతూ పోలీస్ లు ఎప్పుడూ చట్టం కోసం కృషి చేస్తారని కానీ లోకాదాలాత్ అనేది ప్రజల కోసం ఉన్న ప్రత్యేక అవకాశం అన్నారు. రోడ్డుప్రమాద కేసులు, గొడవలు సారా, బెల్ట్ షాపులు కేసులు ఇవన్నీ లోకాదాలత్ లతో రాజీ చేసుకుంటే సమయం సేవ్ అవుతుందన్నారు. కేసులు లాగితే కష్టాలు ఎక్కువ లోకాదాలాత్ లో రాజీ చేసుకుంటే లైఫ్ ఈజీగా మారుతుందన్నారు.

## గణేష్ నిమజ్జనానికి క్రేన్ ఏర్పాటు చేయాలి



**నారాయణపేట టౌన్, సెప్టెంబర్ 01 మనసాక్షి :-**

కోటకొండ గ్రామంలో ప్రతిష్టించిన భారీ వినాయక విగ్రహాల నిమజ్జనానికి క్రేన్ ఏర్పాటు చేయాలని విశ్వహిందూ పరిషత్ ప్రచార ప్రముఖ్ పగుడాకుల బాలస్వామి సోమవారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, ఎస్పీ యోగేష్ గౌతమ్ ను వేర్వేరుగా కలిసి వినతి పత్రాలు సమర్పించారు. కార్యక్రమంలో భారతీయ బిజెపి జిల్లా మాజీ అధ్యక్షుడు పగుడాకుల శ్రీనివాసులు, ఎంగలి నవీన్, ఎంగలి సిద్ధూ , బొక్కి సాయిలు, కొత్తపల్లి తిరుపతి యాదవ్, కోటకొండ గణేష్ ఉత్సవ సమితి నాయకులు గుండెగారి కాశీనాథ్, తీగలి రాజు, కమ్మరి మహేష్, చుక్క గోవిందు, బొల్లు రాము, చర్లపల్లి అంజి, తదితరులు పాల్గొన్నారు.

## భక్తులకు అన్నదాన వితరణ

**చింతపల్లి,సెప్టెంబర్ 01,మన సాక్షి:**



దైవచింతనతో మానసి ప్రశాంతత నెలకొంటుందని కాంగ్రెస్ పార్టీ జిల్లా యువజన సంఘం నాయకులు చిక్కొండ సాయిరాం అన్నారు. సోమవారం చింతపల్లి మండలం పరిధిలోని కురుమేడు ఎక్స్ రోడ్ పై గణపతి నవరాత్రి ఉత్సవాల ను పురస్కరించుకొని ఏర్పాటుచేసిన గణపయ్యకు ప్రతినిత్యం భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహిస్తూ సోమవారం భక్తులకు అన్నదాన వితరణ కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ జిల్లా యువజన సంఘం నాయకులు చిక్కొండ సాయి దంపతులు అందజేశారు. ఈ సందర్భంగా వారు భక్తులను ఉద్దేశించి మాట్లాడుతూ, మానవసేవయే మాధవసేవ అంటూ, ప్రతి ఒక్కరు దైవచింతన తో ముందుకు వెళ్లాలని వారు పేర్కొన్నారు. గ్రామంలో ప్రతి సంవత్సరం విగ్రహాలను ఏర్పాటు చేస్తూ యువకులను ఎంతో ఉత్సాహంగా ప్రోత్సహిస్తూ నవరాత్రి ఉత్సవాలను జరుపుకోవడం జరుగుతుంది అన్నారు. దైవ భక్తితో ప్రతి ఒక్కరు ఈ ఉత్సవ కార్యక్రమాలు పాల్గొని ముందుకు వెళ్లాలన్నారు. యువకుల ప్రోత్సాహం కోసం తాను అన్ని విధాలుగా కృషి చేస్తానన్నారు. పార్టీలకు అతీతంగా గ్రామ సమస్యల పరిష్కారం కోసమే తాను ఎప్పుడు పని చేసేందుకు యువకులు వెంబడి సిద్ధంగా ఉంటానని వారు పేర్కొన్నారు. గ్రామఅభివృదే లక్ష్యంగా,నిరుపేదల కోసం తాను నిరంతరం పోరాటం కొనసాగిస్తానన్నారు. గ్రామ అభివృద్ధికి అన్ని విధాలుగా తాను కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాటకొండా రుద్రమదేవి ఆర్ఎన్ ప్రసాద్,గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కాళేశ్వరం ప్రాజెక్టును కాపాడాలని బీఆర్ఎస్ బైక్ ర్యాలీ



**దేవరకొండ,సెప్టెంబర్ 01,మన సాక్షి :**

కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న కుట్రలను వ్యతిరేకిస్తూ దేవరకొండలో భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్టీ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా దేవరకొండ బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు టీవీఎన్ రెడ్డి మాట్లాడుతూ అపర భగీరథుడు కేసీఆర్ నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్, బీజేపీ కలిసి విష ప్రచారం చేస్తున్నాయని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టును శాశ్వతంగా మూసివేసి, గోదావరి నదీ జలాలను ఆంధ్రకు తరలించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుట్రలు చేస్తున్నారని ఆయన అన్నారు. ప్రాజెక్టు అక్రమాలు, వైఫల్యాలపై సీబీఐ విచారణకు అప్పగించాలని శాసనసభ తీసుకున్న నిర్ణయానికి నిరసనగా ఈ ర్యాలీని నిర్వహించారు. ఎన్ని కుట్రలు చేసినా కాళేశ్వరంను కాపాడుకుంటామని స్పష్టం చేశారు. మేడిగడ్డ బ్యారేజీని కూలగొట్టి, బనకచర్ల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రలు చేస్తోందని ఆయన ఆరోపించారు. తెలంగాణ రైతన్నలకు వరప్రదాయిని అయిన కాళేశ్వరంను కాపాడుకోవడానికి బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమాలకు సిద్ధంగా ఉన్నామని ఆయన ప్రకటించారు. ఈ ర్యాలీలో పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ



**కోటగిరి, సెప్టెంబర్ 01, మన సాక్షి**

పోతంగల్ మండల కేంద్రంలోని పాత పోతంగల్ గ్రామంలో కాంగ్రెస్ నాయకులు ఆధ్వర్యంలో సోమవారం ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మండల కేంద్రంలో 74 ఇండ్లు మంజూరు కాగా వాటిలో కొన్ని పనులు నడుస్తున్నాయి. ఇంకొన్నిటికీ ఈరోజు భూమి పూజ చేశామని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు 5 లక్షల రూపాయలు విడుతలవారీగా లబ్ధిదారుల ఖాతాలో బిల్లును జమవుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గంధపు పవన్,మాజీ ఎంపీటీసీ కేశ వీరేశం, మాజీ సర్పంచ్ గంట్ల విట్టల్, రాజు,దత్తు, సంజు పటేల్, శంకర్, ఫుల్కంటి పిరాజీ, లబ్ధిదారులు,తదితరులు పాల్గొన్నారు.

## ఆశా వర్కర్ల అరెస్ట్

**పెన్ పహాడ్, సెప్టెంబర్ 01 ,మన సాక్షి:**




గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఆశా వర్కర్లకు ఇచ్చిన హామీ ప్రకారం 18 వేల రూపాయల వేతనం అందించాలని డిమాండ్ చేస్తే అక్రమ అరెస్టులు చేస్తారా?అని పలు గ్రామాల ఆశా వర్కర్లు ప్రభుత్వంపై విరుచుకు పడుతున్నారు. సోమవారం చలో అసెంబ్లీ ముట్టడికి పిలుపునిచ్చిన నేపథ్యంలో పెన్ పహాడ్ లో ఆశా వర్కర్లను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి పెన్ పహాడ్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా ఆశా వర్కర్ల సంఘం నాయకురాలు నకిరేకంటి కవిత మాట్లాడుతూ ప్రభుత్వం గత ఎన్నికల్లో ఆశా వర్కర్లకు 18వేల వేతనం అందిస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చినారని ప్రభుత్వం 18 వేల వేతనం అందించాలని ఆమె అన్నారు. అక్రమ అరెస్టులతో ప్రభుత్వాన్ని ఎక్కువ రోజులు నడపలేరని ఆమె ప్రభుత్వంపై మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ వెంటనే అమలు చెయ్యకపోతే ఉద్యమం ఉధృతం చేస్తామని ఆమె ప్రభుత్వాన్ని హెచ్చరించారు. శాంతియుతంగా నిరసన తెలిపేందుకు హైదరాబాద్ వెళ్తున్న తమను పోలీస్ స్టేషన్లో నిర్బంధంలో ఉంచడం సమంజసం కాదన్నారు. నిరసన ప్రజాస్వామ్య హక్కు అన్నారు. హక్కులను కాలరాసే హక్కు ఎవరికీ లేదన్నారు. ఆశా వర్కర్లను ఎంత అణిచివేయాలని ప్రయత్నిస్తే అంత ఉవ్వెత్తున ఎగిసిపడతారన్నారు. పోలీసులు అదుపులోకి తీసుకున్న వారి లో లక్కపాక జ్యోతి, మాతంగి రజిత, మామిడి శ్రీలత, షేక్ జాంగిర్ బేగం, సిహెచ్ రమణ ,ఎన్ రేణుక, నాగమ్మ, టి ఇందిర, పద్మ, అలివేలు, మామిడి లక్ష్మి, శారద వివిధ గ్రామాల ఆశా వర్కర్లు అరెస్ట్ అయిన వారిలో ఉన్నారు..

## మానవత్వంస చాటుకున్న ఎస్ఐ

**పెన్ పహాడ్, సెప్టెంబర్ 01,మన సాక్షి:**



మానవత్వం చాటుకున్న సూర్యాపేట జిల్లా పెన్ పహాడ్ ఎస్సై కస్తాల గోపికృష్ణ పెన్ పహాడ్ మండల పరిధిలోని మాచారం గ్రామం వద్ద ఆర్ అండ్ బి రహదారిపై గతంలో కురిసిన వర్షాలకు పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి ద్విచక్ర వాహనదారులు ఎంతోమంది గుంతల్లో పడి గాయాలైన పరిస్థితిని, ఇబ్బందులను గమనించి, పెన్ పహాడ్ ఎస్సై కస్తాల గోపికృష్ణ తన సొంత ఖర్చులతో కంకరతో గుంతలను పూడ్చి తన మానవత్వాన్ని సాటుకున్నారు, ఈ సందర్భంగా ఎస్సై కస్తాల గోపికృష్ణ మాట్లాడుతూ గతంలో భారీగా కురిసిన వర్షాలకు మాచారం గ్రామం వద్ద భారీ గుంతలు పడి వాహనదారులు ఎంతో ఇబ్బందులకు గురవుతున్నారని పరిస్థితిని గమనించి గుంతలను పూడ్చివేయడం జరిగిందని ఆయన అన్నారు. ఎస్సైకు పలు వాహనదారులు అభినందనలు తెలుపుతూ ప్రశంసించారు, ప్రజల ఇబ్బందులను గమనించి పెద్ద పెద్ద గుంతలు పూచిన పెన్ పాడ్ ఎస్ఐ కి పలువురు వాహనదారులు ప్రజలు అభినందనలు తెలిపినారు, ఎస్సై గోపికృష్ణ సేవలు మరువలేనియని ఎంతో అభినందనీయమని ప్రజలకు ఎంతో మేలు జరిగే పనులు చేయడం చాలా ఆనందదాయకమని వారన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ప్రవీణ్, రవి నాయక్, పాల్గొన్నారు.

## యూరియా కోసం బారులు తీరిన రైతులు

**తిరుమలగిరి (సాగర్) సెప్టెంబర్ 01, మన సాక్షి :**



ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కొత్తపెల్లి హాలియా గోదం దగ్గర యూరియా కోసం రైతులు బారులు తీరారు గత కొన్ని రోజులుగా నాగార్జునసాగర్ నియోజకవర్గ వ్యాప్తంగా యూరియా కొరత ఉండడంతో రైతులు ఆవేదన చెందుతున్నారు తిండి తిప్పల లేకుండా క్యూలైన్లో రోజు మొత్తం నిలబడ్డ యూరియా దొరకని పరిస్థితి ఏర్పడింది పొలాలు నాట్లు వేసి నెల రోజులు గడుస్తున్న యూరియా చల్లలేకపోతున్నామని రైతులు అంటున్నారు ఒక్కొక్కరికి రెండు బస్తాలు చొప్పున ఇచ్చేందుకే అతి కష్టంగా మారింది అని అంటున్నారు సన్న పెద్ద కారు రైతులకు యూరియా కోసం ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఏర్పడింది ఇలాగైతే మున్ముందు వ్యవసాయం చేయడం చాలా కష్టంగా మారుతుంది అని అంటున్నారు గత ప్రభుత్వంలో హయంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా యూరియా అందుబాటులో ఉండేది అని అంటున్నారు ఇలాంటి పరిస్థితులు ఎప్పుడు కూడా చూడలేదని రైతులు ఆవేదన చెందుతున్నారు ఇప్పటికైనా అధికారులు చొరవ తీసుకొని రైతులు పడే బాధలను చూసి వారికి యూరియా తొందరగా అందించవలసిందిగా కోరుతున్నారు

## సిపిఎస్ ను రద్దు చేయాలి

**నల్లగొండ,సెప్టెంబర్ 01,మన సాక్షి:**



సిపిఎస్ ను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఉద్యోగుల జేఏసీ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ ఎదుట ఉద్యోగ ఉపాధ్యాయ, పెన్షన్ కార్మిక,సంఘాల నాయకులు భారీ ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా ఉద్యోగుల జేఏసీ చైర్మన్ టిఎన్జీవోస్ ప్రెసిడెంట్ నాగిల్ల మురళి మాట్లాడుతూ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వం సి.పి.ఎస్ రద్దు చేయాలని ఓ పి ఎస్ ను పునరుద్ధరించాలని ఉద్యోగులు ఉద్యోగ జీవిత జీవితాంతరం భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల సంఘాలకు చెందిన జేఏసీ నాయకులు మాట్లాడుతూ సిపిఎస్ కు సంబంధించి కట్ చేసిన ఉద్యోగుల వాటా మరియు ప్రభుత్వ వాటాను గత ప్రభుత్వం నుండి జమ చేయకపోవడం దారుణం అన్నారు. ఉద్యోగులు సిపిఎస్ ద్వారా నష్టపోతున్నారనీ ఉద్యోగులు పెండింగ్ బిల్లులను క్లియర్ చేసి డియర్ పిఆర్సి మంజూరు చేయాలని హెల్త్ కార్డులను అమలు చేయాలని జీవో ఎంఎస్ నెంబర్.317 బాధితులను న్యాయం చేయాలని వంటి 63 పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సమస్య పరిష్కారం అమలయ్యే వరకు జేఏసీ పోరాడుతుందని చెప్పారు. అనంతరం రాష్ట్ర స్థాయి సిపిఎస్ వ్యతిరేకంగా ఏర్పడే ఏర్పాటు చేసిన మీటింగ్ కు జిల్లా నుండి పెద్ద సంఖ్యలో తరలి వెళ్లారు .ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు టీజేఏసీ నాయకులు నాగేల్ల మురళి గారు, టీఎన్జీవోస్ నల్గొండ జిల్లా సెక్రటరీ శేఖర్ రెడ్డి, టీజీజెఏసి కో చైర్మెన్ వెంకటేశ్వర్లు, రాజశేఖర్ , తరాల పరమేష్ , జయ రావు అలీమ్ , వెంకులు, బిక్షమయ్య, జనార్దన్, సందీప్ రెడ్డి, చరిత రెడ్డి అలీం కృష్ణమూర్తి శ్రీశైలం , వెంకట్రాంరెడ్డి, చేకూరి నరసింహ చారి, రాంబాబు, ఆకునూరి లక్ష్మయ్య, వెంకట్ రెడ్డి,కత్తుల మనోజ్ ప్రదీప్, ప్రవీణ్, సైదులు, రానాదేవే సత్యనారాయణ రవీందర్ రెడ్డి, లింగయ్య, నారాయణ స్వామి కాశీం మధు మల్లికార్జున్ స్వామి నేతా,నరేష్, రాజశేఖర్ రుణ దేవి, ధారావత్ సైదులు,రమ్య సుధా, ఆడుకొండలు, అజీమ్ పంతులు శ్రీనివాస్, తదితరులు జేఏసి నాయకులు పాల్గొన్నారు

# సంక్షేమ పథకాలు కార్మికులకు అందించాలి

## కార్మికుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**మిర్యాలగూడ, సెప్టెంబర్ 01, మన సాక్షి:**



కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు కార్మికులకు అందించాలని సిఐటియు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డబ్బికార్ మల్లేష్ డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక సిఐటియు కార్యాలయంలో బిల్డింగ్ పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల చట్టాలను నిర్వీర్యం చేసేందుకు కేంద్రం కుట్ర చేస్తుందని వాటిని తిప్పి కొట్టాలని కోరారు. కేంద్రం తీసుకువచ్చే కొత్త చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికుల సంక్షేమం కోసం అమలు చేసే పాత చట్టాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికుల హక్కుల సాధన కోసం బలమైన పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. ఐక్యనుండి హక్కులు సాధించుకోవాలన్నారు. అనంతరం ఇటీవల గాయాల పాలైన అంకెపాక జానయ్యకు యూనియన్ తరపున 15వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి, యూనియన్ నాయకులు బి ఎం నాయుడు, మాజీ అధ్యక్షులు మంద రాజు, గోవర్ధన్ రెడ్డి, నసీర్, బుచ్చిబాబు, వెంకన్న, శ్రీకాంత్ రెడ్డి, కనకమ్మ శాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలి

### జిల్లా కలెక్టర్ సిక్తా పట్నానాయక్.

**నారాయణపేట టౌన్, సెప్టెంబర్ 01 మనసాక్షి :-**



వైద్యం కోసం ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే నిరుపేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు వైద్యులు అందుబాటులో ఉండాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు. సోమవారం అప్పక్ పల్లి దగ్గర ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని వివిధ విభాగాలను పరిశీలించి సిబ్బంది హాజరు రిజిస్టర్ మందుల స్టాక్ రిజిస్టర్ ను చూశారు. ఓపి, జనరల్ వార్డులను పరిశీలించి వైద్య సేవల గురించి ఆరా తీశారు. రోగులతో మాట్లాడి ఆసుపత్రి సేవలను గురించి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆసుపత్రి ఆవరణ, బెడ్స్ పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలోనే కాన్పులు జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్, వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గణనాధునికి సన్నిధిలో ఘనంగా పూజలు



**ఆమనగల్లు ప్రతినిధి,సెప్టెంబర్ 01మన సాక్షి:**

ఆమనగల్లు పట్టణ కేంద్రంలో సోమవారము రచ్చకట్ట వద్ద మార్కండేయ పద్మశాలి యువజన సంఘం ఆధ్వర్యంలో ప్రతిష్టించిన గణనాథుని వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆమనగల్లు మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ గుర్రం కేశవులు పాల్గొని గణనాధుని సన్నిధిలో పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో మార్కండేయ దేవస్థానం కమిటీ చైర్మన్ బాలకృష్ణ,మార్కండేయ పద్మశాలి యువజన సంఘం అధ్యక్షుడు,మామిడిశెట్టి రవి,కోట అశోక్,రవి,మహేష్, తిరుపతయ్య,నిరంజన్, రాఘవేందర్, శ్రీను,కుమార్,లు పాల్గొన్నారు.

## బిఎంఆర్ రెసిడెన్సి లడ్డు వేలం పాటలో లక్ష 16 వేలు

**కూకట్ పల్లి,సెప్టెంబర్ 1,మన సాక్షి.**



కూకట్ పల్లి సర్కిల్ హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని శ్రీనివాస్ నగర్ కాలనీ బిఎంఆర్ రెసిడెన్సి లో ఏర్పాటు చేసిన వినాయక స్వామి లడ్డు వేలం పాట కార్యక్రమం ఆదివారం జరిగింది.పోటాపోటీగా జరిగిన లడ్డు వేలంపాటలో పేరం మురహరి రావు దంపతులు రూ. 101116/- వినాయకుడి లడ్డును వేలం పాటలో క్రైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా బిఎంఆర్ రెసిడెన్సి సభ్యులు, మురహరి రావు దంపతులను ఘనంగా సన్మానించి, లడ్డును అందజేశారు. ఈ కార్యక్రమంలో రమేష్ , మహేందర్, శ్రీనివాస్, నాగరాజు యాదవ్, శ్రీధర్, వాసు, హరి, శ్రీహరి, గోపికృష్ణారెడ్డి, విజయ్, చైతన్య రెడ్డి, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో 8 డీజే లు సీజ్

**నారాయణపేట టౌన్, సెప్టెంబర్ 01 మనసాక్షి :-**



నారాయణపేట జిల్లాలో డీజే లకు స్వస్తి పలికి, సాంప్రదాయ పద్ధతిలో తమ పండగలు జరుపుకోనీ ఆదర్శంగా నిలవాలని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ అన్నారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేర కు శాంతి భద్రతల పరిరక్షణ, ప్రజల ఆరోగ్యం దృష్టిలో ఉంచుకుని నారాయణపేట జిల్లా పరిధిలో డీజేలను నిషే ధించడం జరిగిందని తెలి పారు. డీజే వలన శబ్ద కాలు ష్యం పెరిగి చిన్న పిల్లలు విద్యార్థులు, వృద్ధులు, రోగు లు, తీవ్ర ఇబ్బందులు పడు తున్నారని, హార్ట్ ఎటాక్ వచ్చే అవకాశాలు ఉందన్నారు. అలాగే డీజే సంస్కృతి యువ తలో తప్పుదారి పట్టించే పరి స్థితులను సృష్టిస్తుందని అందువల్ల డి జేల వినియోగా న్ని పూర్తిగా జిల్లాలో నిషేధిం చడం జరిగిందని తెలిపారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలు, మిలాద్ ఉన్ నబీ పండగల సందర్భంగా జిల్లా పరిధిలో పలుమార్లు హిందూ ముస్లిం మత పెద్దలతో శాంతి సమా వేశాలు ఏర్పాటు చేసి డీజేలు నిషేధించడమైనదని తెలిపారు. ఆర్డిఓ ఆర్డర్ కాపీ అందరికీ ఇచ్చిన కొందరు కావాలని డీజే లను పెట్టినందున జిల్లా పరిధిలో నారాయణపేట టౌన్ లో 2, రూరల్ పోలీస్ స్టేషన్లో 3, దామరగిద్దలో 2, మద్దూర్ లో 1 మొత్తం 8 డీజే లను సీజ్ చేయడం జరిగింద ని ఎస్పీ తెలిపారు.

## విద్యార్థులు నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలి

**గోదావరిఖని టౌన్ సెప్టెంబర్ 01 మన సాక్షి**




విద్యార్థులు నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలని శాతవాహన యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త డాక్టర్ ఇనుగాల మనోహర్ తెలిపారు. ఈ మేరకు సోమవారం స్థానిక యూనివర్సిటీ పీజీ కళాశాల జాతీయ సేవ పథకం ఆధ్వర్యంలో ఏడు రోజుల ప్రత్యేక శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరై మాట్లాడుతూ విద్యార్థులు అందరూ జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలన్నారు. సమాజంలోని చెడును పారిద్రోలాలని యువత దేశాభివృద్ధిలో ప్రముఖ పాత్ర వహించాలని సూచించారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా సింగరేణి పర్సనల్ డిపార్ట్మెంట్కు చెందిన రవీందర్ రెడ్డి హాజరై యువత సామాజిక మాధ్యమాలకు బానిసలు కాకూడదని వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. యూనివర్సిటీ పీజీ కళాశాల, ప్రభుత్వ డిగ్రీ కళాశాల,ప్రభుత్వ జూనియర్ కళాశాల సంయుక్తంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో ఎన్ టి పి సి చెందిన విక్టర్, జార్జ్, ప్రముఖ న్యాయవాది పెద్దెల్లి ప్రకాష్ వివిధ కళాశాలకు చెందిన ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు డాక్టర్ యాట ప్రసాద్,సాంబశివరావు, డాక్టర్ కిరణ్మయి, డాక్టర్ నరేష్ దామెర కొండ శంకర్ వివిధ కళాశాలకు చెందిన ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## ప్రజావాణికి 45 ఫిర్యాదులు

**నారాయణపేట టౌన్, సెప్టెంబర్ 01 మనసాక్షి :**



ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే ఫిర్యాదులకు ప్రాధాన్యతనిస్తూ త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ ప్రజావాణి సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 45 దరఖాస్తులు ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్ రెవిన్యూ ఎస్ శ్రీను, ట్రైని కలెక్టర్ ప్రణయ్ కుమార్ ను విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ ఫీల్డ్ విజిట్ చేయాలని, సమస్యలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఫిర్యాదులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ అర్జీదారులకు సమాచారం తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వరద సహాయక చర్యల్లో అధికార యంత్రాంగం



**టేక్మాల్ సెప్టెంబర్1మన సాక్షి:-**

ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వరద ఉధృతికి దెబ్బతిన్న రోడ్లు పంట పొలాలను జిల్లా పంచాయతీరాజ్ ఈఈ నర్సింలు, రెవెన్యూ అధికారులతో కలిసి టేక్మాల్ మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలో మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో భారీ నుండి అతి భారీ వర్షాలు పడటం వల్ల ప్రకృతి విపత్తుల నేపథ్యంలో భారీ నష్టాలను చవిచూడాల్సి వచ్చిందని రోడ్లు కల్వట్లు కోతకు గురై రవాణా స్తంభించిందని యుద్ధ ప్రాతిపదిక తాత్కాలిక మరమ్మతులు చేపట్టి రవాణాను పునరుద్ధరించే పనిలోఉన్నామన్నారు. శాశ్వత మరమ్మతులు,పంట నష్టాన్ని కూడా అంచనా వేస్తున్నామని నివేదికలు ప్రభుత్వానికి సమర్పించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ తులసి రామ్ ఎంపీడీవో రియాజుద్దీన్ ఏఇ గోపాల్ రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే గాంధీని కలిసిన భవానిపురం కాలనీ వాసులు



**శేరిలింగంపల్లి 01 సెప్టెంబర్ మన సాక్షి**

చందానగర్ డివిజన్ పరిధిలోని భవానిపురం వికర్ సెక్షన్ కాలనీ వాసులు పలు సమస్యలు చేపట్టాల్సిన పలు అభివృద్ధి పనులపై సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ని వివేకానంద నగర్ లోని వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా భవానిపురం వికర్ సెక్షన్ కాలనీ వాసులు మాట్లాడుతూ కాలనీ లో మౌలిక వసతులు కలిపించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా భవానిపురం వికర్ సెక్షన్ లో అంపూర్తిగా మిగిలిపోయిన రోడ్ల ను పూర్తి చేయాలని ఎమ్మెల్యే గాంధీని వినతిలో కోరారు.

## నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలు

**గోదావరిఖని సెప్టెంబర్ 01 మన సాక్షి:**



వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా రామగుండం నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో సోమవారం వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) , కమిషనర్ ( ఎఫ్ ఎ సి ) జె. అరుణ శ్రీ ఆదేశాల మేరకు గౌతమి నగర్ క%శీ%పోస్ట్ యార్డ్ లో వేస్ట్ టూ ఆడిట్ నిర్వహించారు . క్లీన్లీ నెస్ టార్గెట్ యూనిట్ గా గుర్తించిన మల్కాపూర్ చెరువు శిఖంలో గత కొన్నాళు ్లగా కుప్పలుగా నిలిచివున్న ఉన్న చెత్తను , తుప్పలను జె సి బి యంత్రం సహాయంతో తొలగించి చదును చేశారు . ఈ కార్యక్రమాలను నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి పర్యవేక్షించగా సానిటరీ ఇన్స్పెక్టర్లు రంగు నాగ భూషణం , సంపత్ , ఎన్విరాన్ మెంటల్ ఇంజనీర్ మధుకర్ ,వార్డు అధికారులు, జవాన్లు తదితరులు పాల్గొన్నారు.

## వసతి గృహాల పట్ల ప్రభుత్వంకు చిత్తశుద్ధి లేదు

**నేలకొండపల్లి, సెప్టెంబర్ 1 మన సాక్షి:**



ప్రభుత్వ వసతి గృహాల పట్ల పాలకులకు చిత్తశుద్ధి లేదని బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు సొడెపొంగు ప్రశాంత్ అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ వసతి గృహాలను యూత్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం సందర్శించారు. వసతి గృహాల ఆవరణం అంతా పరిశీలించారు. విద్యార్థులతో కలిసి భోజనాలు చేశారు. విద్యార్థులు ఎదుర్కుంటున్న సమస్యల పై అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.... సంక్షేమ వసతి గృహాలలో సమస్యలను ప్రభుత్వం గాలికొదిలేసిందన్నారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ముక్తవరపు కిషోర్, పట్టణ అధ్యక్షుడు పగిడికత్తుల శ్రీకాంత్, వినయ్, విజయ్, సాయి, దీపక్, వేణు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## భాదితుడి పరామర్శ


**ఆర్మూర్,సెప్టెంబర్ 01 మన సాక్షి**



ఆర్మూర్ మండలంలోని చేపూర్ గ్రామానికి చెందిన సూరినీడా గణేష్ ఇటీవలే విద్యుత్ షాక్ గురై బలమైన గాయాలు అవడంతో నిజామాబాదులోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు ప్రమాద విషయం తెలుసుకున్న మండల అధ్యక్షుడు సురకంటి చిన్నారెడ్డి సోమవారం నిజామాబాద్ లోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న గణేష్ ను పరామర్శించి వారి కుటుంబ సభ్యులతో ని మాట్లాడి తన వంతు ఆర్థిక సహకారాన్ని అందిస్తూ బాగుగోగులు అడిగి తెలుసుకున్నారు. పరామర్శించిన వారిలో చేపూర్. పల్లె గ్రామ శాఖల అధ్యక్షులు దాసరి శ్రీకాంత్. రామ్ సన్. ఇందిరమ్మ కమిటీ అధ్యక్షుడు బద్దం రాజు. బీసీ సెల్ మండల అధ్యక్షుడు మాజీ ఉప సర్పంచ్ కటికె శ్రీనివాస్. గ్రామ శాఖ ఉపాధ్యక్షుడు చిట్యాల పోశెట్టి. క్రిస్టియన్ మైనారిటీ మండల అధ్యక్షుడు కంప్పదండి వినోద్ తదితరులు ఉన్నారు.

## నూతన రేషన్ కార్డుల పంపిణీ

**టేక్మాల్ సెప్టెంబర్1మనసాక్షి:-**



ప్రతి నిరుపేద కుటుంబానికి ఆహార భద్రత కల్పించాలన్న సంకల్పంతో ప్రజా ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులను పంపిణీ చేస్తుందని జోగిపేట మార్కెట్ కమిటి ఛైర్మన్ జగన్మోహన్ రెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రమైన టేక్మాల్ లోని రైతు వేదికలో తహసీల్దార్ తులసీరాం అధ్యక్షతన సోమవారం రేషన్ కార్డులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన జగన్మోహన్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి సంక్షేమ పథకాలను అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. అందులో భాగంగానే కొత్త రేషన్ కార్డులను మంజూరు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ సత్యనారాయణ, ఆర్టిఏ సభ్యులు మల్లారెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు నిమ్మ రమేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాన్ కిషన్, సుధాకర్, విష్ణువర్ధన్ రెడ్డి, రాజుగౌడ్, మోహన్రెడ్డి, కిషోర్, సాగర్, అనిల్, షేక్ మజార్, సంగమేశ్వర్ గౌడ్, మహేష్ రెడ్డి, కిష్టయ్య, మాణయ్య, అవినాష్, పీఏసీఎస్ డైరెక్టర్లు పాపయ్య, మార్కెట్ డైరెక్టర్ రాజేష్ గౌడ్, సంగమేశ్వర్, సాయి శేషు గౌడ్, సాయిబాబా, యాదగౌడ్, సాయాగౌడ్, పాల్గొన్నారు.

# 40 కుటుంబాలు కాంగ్రెస్ లో చేరిక

**నేలకొండపల్లి, సెప్టెంబర్ 1 మన సాక్షి :**



మండలం లోని రాయగూడెంలో మరో 40 కుటుంబాలు కాంగ్రెస్ లో చేరారు. మంత్రి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయంలో ఇంచార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి సమక్షంలో నంబూరి రామారావు ఆధ్వర్యంలో సోమవారం బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లో చేరారు. వీరికి కండువా కప్పి సాదరంగా అహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...మంత్రి శ్రీనివాసరెడ్డి చేపడుతున్న సంక్షేమ పథకాలు పట్ల అకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు పేర్కొన్నారు. ఇదే గ్రామంలో గత మూడు రోజుల క్రితం 60 కుటుంబాలు చేరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు, నాయకులు కొర్లకుంట్ల నాగేశ్వరరావు. గోవిందరావు, బోయిన బ్రహ్మం. బైరు లక్ష్మినారాయణ, సూరేపల్లి ప్రమ్కుమార్, సూరేపల్లి ప్రభాకర్, బోయిన సారధీ. తీగ రామయ్య, లక్క తిరపయ్య, నరేందర్, సత్యనారాయణ. రాంబాబు తదితరులు పాల్గొన్నారు..

# పారిశుధ్య సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

**నేలకొండపల్లి, సెప్టెంబర్ 1 మన సాక్షి:**



గ్రామంలో నెలకొన్న పారిశుద్ధ్య సమస్యలను అధికారులు తక్షణమే పరిష్కరించాలని సిపిఐ(ఎం) మండల కార్యదర్శి కె.వి.రామిరెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం మండలంలోని బోదులబండ గ్రామంలో గ్రామ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సిపిఐ(ఎం) గ్రామ శాఖ ఆధ్వర్యంలో స్థానిక పంచాయతీ కార్యదర్శికి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని అనేక గ్రామాలలో కురుస్తున్న వర్షాలతో పారిశుధ్య సమస్యలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. రోడ్ల వెంట నీళ్లు నిలిచిపోయి, సైడ్ డ్రైన్లలో చెత్తాచెదారం పేరుకుపోవడం, మురుగునీరు నిల్వ ఉండడంతో దోమలు ఈగలకు ఆవాసాలుగా మారుతున్నాయన్నారు. కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు కట్టెకోల వెంకటేశ్వర్లు, శాఖ కార్యదర్శి కొరదల సీతారాములు, అనంతు ఎల్లయ్య, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# క్రీడాకారులు క్రీడల్లో పేరు ప్రతిష్టలు తేవాలి

**శివంపేట సెప్టెంబర్ 1 మన సాక్షి.**




క్రీడల్లో క్రీడాకారులు పేరు ప్రతిష్ఠలు తేవాల్సిన అవసరం ఉన్నదని ఈ మెదక్ జిల్లా గ్రంథాలయం సంస్థ చైర్మన్ సుహాసిన్ రెడ్డి అన్నారు. శివంపేట మండలంలోని రత్నాపూర్ జిల్లా పరిషత్ హై స్కూల్ లో క్రీడాకారులకు. జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రముఖ సంఘ సేవకులు బండారు గంగాధర్ తన సొంత ఖర్చులతో క్రీడాకారులకు టీ షర్టు పంపిణీ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగిస్తూ క్రీడాకారులు గ్రామానికి తల్లిదండ్రులకు పేరు ప్రతిష్ఠలు తేవాల్సిన అవసరం ఉన్నదని ఆమె చెప్పారు. ఆటలతో పాటు చదువు కూడా ఎంతో ముఖ్యమని ఆమె మరోసారి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొడకంచి సుదర్శన్ గౌడ్ ప్రధాన కార్యదర్శి కందికొండ అశోక్. మాజీ సర్పంచ్ రామ్మోహన్ రెడ్డి. కాంగ్రెస్ పార్టీ నాయకులు కొడకంచే శ్రీనివాస్ గౌడ్ జంగం వెంకటేశం తిరుపతి రాథోడ్ శంకర్. బండారు కృష్ణయ్య బండారు నాగేష్ న్యాయవాది గణేష్. క్రీడాకారులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# వర్షపు నీటిని తొలగించే వారే లేరు

**ముదిగొండ, సెప్టెంబర్ 1 ( మన సాక్షి):**



మండల పరిధిలోని పెద్దమండవ గ్రామంలో బీసీ కాలనీలోని కాసాని తిరుపమ్మ, వడ్డెబోయిన వెంకటి ఇంటి సమీపంలో ఇండ్ల ముందు, ఖాళీ స్థలాల్లో వర్షపు నీరు గత మూడు, నాలుగు వారాల నుంచి వర్షపు నీరు ఎటు వెళ్లే జాడ లేక అట్లానే నిల్వ ఉంటున్నాయి.అలాగే టవర్ లైన్ బజార్ షేక్ ఉద్దండు సాహెబ్ ఇంట్లో కూడా నిల్వ ఉన్న నీటితో సమస్యగా మారింది, వెళ్లాలన్నా వెళ్లలేని పరిస్థితి . గ్రామపంచాయతీ అధికారులకు తెలియజేస్తే వస్తున్నారు ,చూస్తున్నారు తప్ప ఆ సమస్యని ఎలాంటి పరిష్కారం చేయడం లేదు. చుట్టు ప్రక్కల పరిసర ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నట్లు, అలాగే ఆ వర్షపు నీటిలో దోమలు, కుళ్లిపోయిన చెక్కతో దుర్వాసన , మేము ఇలాగే నివసిస్తే అనారోగ్యానికి పాల్పడతామని మేము చాలా ఘోర పరిస్థితిలో బ్రతుకుతున్నామని ఆందోళన చెందుతున్నారు . ఎన్నో వారాల నుంచి చెబుతున్న గ్రామపంచాయతీ అధికారులు పట్టించుకోవడంలేదని చుట్టుపక్కల ప్రజలు తెలియజేస్తున్నారు.

# కరెంట్ షాక్ తో వ్యక్తి మృతి

**ధర్మారం ,సెప్టెంబర్, 1 :మన సాక్షి,**



ధర్మారం మండలం గోపాల్ రావు పేట గ్రామంలో సాయంత్రం అందాజా ఆరు గంటల ప్రాంతంలో గోపాలరావుపేట గ్రామానికి చెందిన మేకల రవి, 50 సం, అను వ్యక్తి గ్రామంలోని మత్తడి దగ్గర కరెంట్ పెట్టి చేపలు పట్టడానికి వెళ్ళినాడు. కానీ అతడు చేపలు పెట్టె క్రమంలో స్టాటర్ బాక్స్ నుండి "జె" వైరు ద్వారా కరెంట్ పెట్టి చేపలు పడుతుండగా ప్రమాదవశాత్తు అతడి కుడి కాలుకి కరెంట్ షాక్ తగిలి చనిపోయినాడు అని మృతుడి భార్య అయిన సునీత, దరఖాస్తు మేరకు కేసు నమోదు. (మృతుడికి ఇద్దరు కూతుళ్లు సంతానం కలరు) అని ధర్మారం ఎస్సై ఎం ప్రవీణ్ కుమార్ తెలిపా రు,

# కొత్త ఆహార భద్రత కార్డుల పంపిణీ

**కోటగిరి, సెప్టెంబర్ 01, మన సాక్షి :**



పోతంగల్ మండలం లోని హంగర్గా ఫారం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఏదైతే ఎన్నికల్లో హామీ ఇచ్చిన మాట ప్రకారం కొత్త రేషన్ కార్డులను 112 మంది కి సోమవారం డీలర్ షాపులో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు పుప్పాల శంకర్ ఆధ్వర్యంలో లబ్ధిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షులు శంకర్ మాట్లాడుతూ... ఎన్నో సంవత్సరాల నుంచి కొత్త రేషన్ కార్డుల కోసం ఎదురుచూస్తున్న లబ్ధిదారుల కల నెరవేరిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఎజాజ్ ఖాన్, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు షేక్ సజ్జాత్, కాంగ్రెస్ నాయకులు దిలీప్ కుమార్, గ్రామ పెద్దలు షేక్ వాల్యుద్దీన్, బాపూరావు, సూరా రెడ్డి, డీలర్ శంషుద్దీన్, కిషన్, యూత్ నాయకులు ఫెరోజ్, నిసార్, పాషా, మజీద్ కమిటీ అధ్యక్షులు షేక్ మౌలానా, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ ఎస్టీ విద్యార్థుల పెండింగ్ బకాయిలు చెల్లించాలి

**సికింద్రాబాద్,సెప్టెంబర్ 1,మనసాక్షి**




:తెలంగాణ రాష్ట్రంలో బెస్ట్ అవైలబుల్ స్కూల్ పథకంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా 237 పైగా ప్రైవేటు పాఠశాలల్లో చదువుతున్న 25 వేల మంది ఎస్సి, ఎస్టీ విద్యార్థులకు గత 4 సంవత్సరాలుగా వెల్లించాల్సిన 210 కోట్ల నిధులను, హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ లో చెల్లించాల్సిన 15 కోట్ల పెండింగ్ ఫీజు బకాయిలను వెంటనే విడుదల చేయాలని షెడ్యూల్ కులాల హక్కుల పరిరక్షణ సమితి నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు షెడ్యూల్ కులాల పరిరక్షణ సంఘం తెలంగాణ రాష్ట్ర మహిళ అధ్యక్షురాలు స్టాలిన్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో పెండింగ్ ఫీజు బకాయిలను చెల్లించాలని సీఎం రేవంత్ రెడ్డికి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, ఎస్సీ ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రికి సంబంధిత అధికారులకు, వివిధ జిల్లాల కలెక్టర్లకు షెడ్యూల్ క్యాస్ట్ రైట్ ద్వారా వినతి పత్రాలను ఇవ్వడం జరిగిందనీ తెలిపారు. అయినప్పటికీ పెండింగ్ ఫీజు బకాయిలు ఇప్పటికి చెల్లించలేదన్నారు. దీనివల్ల బెస్ట్ అవైలబుల్ స్కూల్ స్కీం లో విద్యార్థిని విద్యార్థులను చేర్చుకోమని ప్రైవేట్ పాఠశాల యజమానులు విద్యార్థులను అనేక రకాలుగా మనోవేదన గురిచేస్తూ వేధిస్తున్నారని ఆరోపించారు. ఈ పథకం ద్వారా ఎంతోమంది ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు వైదొలిగే సమస్య ఉన్నందున ప్రభుత్వ అధికారులు తక్షణమే స్పందించి నిధులు విడుదల చేయాలని కోరారు. నిబంధనలకు విరుద్ధంగా పిల్లల తల్లిదండ్రుల నుంచి పుస్తకాలకు షూప్ లకు, అడ్మిషన్ ఫీజులు హాస్టల్ వసతి ట్యూషన్ ఫీజు ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా వసూలు చేస్తున్నారన్నారు. సీఎం ఇకనైనా స్పందించి పెండింగ్లో ఉన్న ఫీజు బకాయిలను వెంటనే విడుదల చేయాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో షెడ్యూల్ క్యాస్ట్ రైట్ ప్రొటెక్షన్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సుదర్శన్ బాబు, రుద్రారం శంకర్, సంఘం మహేష్, కృష్ణవేణి స్టాలిన్, నరసింహ రావు, పాకాల అశోక్, బాలమని, కూర్మ మహేంద్ర, గుంటీ విజయ్ బాబు, హనుమంత్ రావు పాల్గొన్నారు.

# మిర్యాలగూడలో భగ్గుమన్న బీ ఆర్ ఎస్ శ్రేణులు

**మిర్యాలగూడ, సెప్టెంబర్ 01, మన సాక్షి:**



కాళేశ్వరం పై వేసిన కమీషన్ రిపోర్టు మీద అసెంబ్లీ లో జరిగిన చర్చలో ప్రతిపక్షాల గొంతునొక్కి కేటీ ఆర్, హరీష్ రావు ను మాట్లాడనివ్వకపోవటం పై, అదే విధంగా తెలంగాణ రాష్ట్రం సాధించిన కెసిఆర్ పై లేనిపోని అభాండం మోపి కాళేశ్వరం పై జరుగుతున్న కేసును సిబిఐ కు అప్పజేప్పడంపై మిర్యాలగూడ బీ ఆర్ ఎస్ శ్రేణులు తీవ్రం గా ఖండించాయి. సోమవారం మిర్యాలగూడ టౌన్ రెడ్డి కాలనీలోని పార్టీ కార్యాలయం నుండి బస్టాండ్ వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు.మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు సూచన మేరకు మాజీ ఎమ్మెల్యే, మాజీ అగ్రోస్ చైర్మన్ తిప్పన విజయసింహ రెడ్డి అధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. నిరసనకు పార్టీ శ్రేణులు పెద్దఎత్తున పాల్గొన్నారు. రేవంత్ రెడ్డి డౌన్ డౌన్.. కాంగ్రెస్ డౌన్ డౌన్ అంటూ నినాదాలు మార్మోగాయి. అనంతరం తిప్పన విజయసింహ రెడ్డి మాట్లాడుతూ ఆరు దశాబ్దాల కలను సాకారం చేసిన మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడమే కాకుండా, రాష్ట్ర అవతరణ అనంతరం 10 సంవత్సరాలు ముఖ్యమంత్రి గా ఉండి , తెలంగాణ ను అన్ని రంగాలలో అభివృద్ధి చేశారన్నారు. కాని ఈ కాంగ్రెస్ ప్రభుత్వం కెసిఆర్ పై అక్కసు వెళ్లగక్కుతూ , ఇచ్చిన
గ్యారెంటిలను అమలు చేయకుండా కాలం వెల్లదిస్తూ.. కాళేశ్వరం మీద లేని పోనీ పనికిమాలిన మాటలు ఆరోపణలు చేస్తున్నారని చెప్పారు.కార్యక్రమములో ఎడవెల్లి శ్రీనివాస్ రెడ్డి, ధనావత్
చిట్టిబాబు నాయక్, అన్నబీమోజు నాగార్జున చారి, ఎండి.మోసిన్ అలీ, ఎండి.యూసుఫ్, హతిరాం నాయక్, కుందూరు వీరకోటి రెడ్డి, ధనావత్ బాలాజీ నాయక్, ఎండి.షోయబ్, పద్మశెట్టి కోటేశ్వర రావు, ధీరావత్ రవి నాయక్, కుర్ర శ్రీను నాయక్, మాజీ కౌన్సిలర్లు, మాజీ సర్పంచ్ లు, మాజీ ఎంపిటిసి లు, వార్డు ఇంచార్జ్ లు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నేరాల నియంత్రణ, కేసుల ఛేదనలో సీసీ కెమెరాల పాత్ర కీలకం



**జగిత్యాల, సెప్టెంబర్1,(మన సాక్షి)**

నేరాల నియంత్రణ, కేసుల ఛేదనలో, శాంతి భద్రతల పరిరక్షణలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని, నేరాలను చాలా వరకు కట్టడి చేయవచ్చని జిల్లా ఎస్పి అశోక్ కుమార్ అన్నారు. కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా సోమవారం మెట్ పల్లి పట్టణంలో ఏర్పాటు చేసిన 70 సీసీ కెమెరాలను ఎస్పి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజల భద్రత, శాంతి భద్రతల పరిరక్షణలో సీసీ కెమెరాలు అమూల్యమైన సాధనాలు అని ప్రతి వీధి, ప్రతి వాణిజ్య కేంద్రం, ప్రతి ముఖ్య కూడలి సీసీ కెమెరాల కనిపిస్తే, నేరాలు అరికట్టే అవకాశం పోలీసులకు లభిస్తుందని అన్నారు. ఇప్పటికే సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం వలన నేరాల గుర్తింపు, నిందితుల అరెస్టు, ట్రాఫిక్ నియంత్రణలో మంచి ఫలితాలు వచ్చాయని అన్నారు. ప్రతి ఒక్కరూ సిసి కెమెరాల ఏర్పాటుకు ముందుకు రావడం ద్వారానే నేర రహిత సమాజ నిర్మాణం సాధ్యమని అన్నారు. రోడ్డు ప్రమాదాలు, దొంగతనాలు తదితర ఘటనలు జరిగిన పరిస్థితుల్లో సీసీ కెమెరాల ద్వారా వారిని గుర్తించి పట్టుకోవడానికి పోలీసులకు మూడో నేత్రంగా ఉపయోగపడుతుందన్నారు.ఈ యొక్క సీసీ కెమెరాల ఏర్పాటులో పోలీస్ శాఖ వారికి సహకరించి త్వరితగతిన ఏర్పాటు చేసినందుకు కృషి చేసిన స్థానికులను జిల్లా ఎస్పీ అభినందించి కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో డిఎస్పీ రాములు, మెట్ పల్లి, కోరుట్ల సర్కిల్ ఇన్స్పెక్టర్లు అనిల్, సురేష్ బాబు, ఎస్. ఐ లు కిరణ్ కుమార్, అనిల్,రాజు, సిబ్బంది పాల్గొన్నారు.



# స్మశాన వాటిక కబ్జా చేసే వారిపై విచారణ జరిపించాలి

**మంగపేట, సెప్టెంబరు 1 మన సాక్షి**

మండల కేంద్రంలో ఉన్న స్మశాన వాటికలు మరియు చెరువులు కబ్జా చేస్తున్నారని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్ష కార్యదర్శులు చిలువేరు అన్నమయ్య, కంకణాల రామ్మూర్తి, మండల కేంద్రంలోని విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత ప్రభుత్వం బీఆర్ఎస్ నాయకులు ఇప్పుడున్న ప్రభుత్వం కాంగ్రెస్ నాయకులు రాజకీయ అండదండతో 40 ఎకరాల స్మశాన వాటికను దొంగ డాక్యుమెంట్లతో మండలంలో ఉన్నటువంటి వివిధ పార్టీల రాజకీయ నాయకులు. పట్టాలు చేయించుకుని దాంతోపాటు గ్రామ కంట భూములను స్మశాన వాటికను ప్రభుత్వం స్మశాన వాటిక, కేటాయిస్తే ఇప్పుడున్న కాంగ్రెస్ నాయకులు అధికారం బలంతో స్మశాన వాటిక భూములను కబ్జా చేస్తూ మమ్మల్ని ఎవరేం చేయలేరని వారికి ఇష్టం వచ్చినట్టు.ఇష్టం సారంగా చేస్తున్నారని. ఎవరైతే ఆ భూములను కబ్జా చేసిన భూములను విచారణ జరిపి వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో తెలుగు దేశం పార్టీ ఆధ్వర్యంలో ప్రజలను సమీకరణ చేసి పోరాటాలు చేస్తామని ఈ సందర్భంగా చిలివేరు అన్నమయ్య తెలియజేశారు.







## గణేష్ నవరాత్రి ఉత్సవాలు





Edited, Printed, Published and Owned by MALLE NAGI REDDY Printed at LAXMI PUBLICATIONS H.No. 28-891/9, Journalist Colony, Chinthapally X Road, Miryalagda, Dist: Nalgonda-508207, Telangana.and Published at H.no.. 28 - 891/9, Chinthapally Bypass X Road, Miryalagda, Dist: Nalgonda-508207, Telangana."Editor: MALLE NAGI REDDY. RNI NO. TELTEL/2022/83470. Cell: 9666924232. gmail Id: manasakshi.in@gmail.com.